teenmaardesk@gmail.com

RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...

తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 03 | సంచిక : 174 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | ఆదివారం | 20 అక్టోబర్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.


## గ్రూప్ 1 ఆందోళనలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

కావాలనే రెచ్చగొడుతున్నారని మండిపాటు

మారిస్తే కోర్టులు ఊరుకోవని క్లారిటీ ఇచ్చిన సీఎం



02

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు

### కోర్టును పార్లమెంటులో ప్రతిపక్షంగా భావించొద్దు



న్యూ ఢిల్లీ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అత్యున్నత న్యాయస్థానం ప్రజాకోర్టుగా తన పాత్రను కాపాడుకోవాలని సూచించారు. కోర్టును పార్లమెంటులో ప్రతిపక్షంగా భావించొద్దని తెలిపారు. దక్షిణ గోవాలో శనివారం జరిగిన తొలి సుప్రీంకోర్టు అడ్వకేట్స్ ఆన్ రికార్డ్ అసోసియేషన్ (ఎస్సీఏఓఆర్ఏ) సదస్సులో ఆయన ప్రసంగించారు. కోర్టును

మిగతా 2 లో

## ఈ నెల 26న సమావేశం కానున్న కేబినెట్

### పలు కీలక అంశాలపై చర్చించునున్నట్లు సమాచారం



హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఈ నెల 26న 4 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం కానుంది. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సచివాలయం భవన్ లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన కేబినెట్ భేటీ కానుంది. ముందుగా నిర్ణయించిన 23వ తేదీకి బదులుగా 26వ తేదీకి కేబినెట్ సమావేశం కాబోతుంది. కేబినెట్ సమావేశంలో హైడ్రాయ మూసీ నది ప్రక్షాళన, రైతు భరోసా విధి విధానాలు, శీతాకాల

మిగతా 2 లో



## అనుమతులు ఉన్న వాళ్ళు హైడ్రాకు భయపడద్దు


బుల్డోజర్కు ఎవరు అడ్డం పడుకుంటారో రండి

సీరియస్ కామెంట్స్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

.. వివరాలు 2లో

# కులగణన సర్వే కోసం సర్కార్ ప్రణాళికలు

### ముసాయిదాను తయారుచేసిన రాష్ట్ర ప్రణాళిక శాఖ




తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో త్వరలో కులగణన సర్వే జరగనున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం సర్వేను ప్రారంభించేందుకు ప్రణాళికలు రచిస్తోంది. కుటుంబ సభ్యుల్లో ఎవరైనా రాజకీయ పదవులు పొందారా, సంక్షేమ పథకాలు అందుతున్నాయా, ఉపాధి ఏంటి, ఏడాదికి కుటుంబ ఆదాయం ఎంత ఇలాంటి ప్రశ్నలన్నీ

మిగతా 2 లో



## ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

### ఈ నెలాఖరులోగా మంజూరు కానున్న మొదటి విడత ఇళ్లు

**ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ నెలాఖరులోగా మొదటి విడతలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3,500 నుంచి 4,000 గృహాలు మంజూరు చేయనున్నట్లు చెప్పారు. రానున్న నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా పేదలకు అందజేస్తామని తెలిపారు.**

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): 1లక్ష 50వేల ఇళ్లకు టెండర్లు పిలిచామని, 98వేల ఇండ్లు కట్టామని, 40వేల ఇండ్లు పంపిణీ చేశామని, ఇంకా 58వేలు పంపిణీ చేయాల్సివుందని చెప్పిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం వాటిని ఎన్నికల్లో లబ్ధి కోసం చూపించుకోవడానికే వాడుకుందన్నారు. బీఆర్ఎస్ పాలకులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనైనా, ఉద్యోగాల్లోనైనా, ప్రాజెక్టుల్లోనైనా కేవలం

మిగతా 2 లో

## గ్రూప్-1 ఆందోనలపై మంత్రి పొన్నం నివాసంలో మంత్రులు చర్చ

నేడు ఉదయం కీలక ప్రకటన చేసే అవకాశం

02



## గ్రూప్-1 అభ్యర్థులను పశువుల మాదిరిగా చూడడం దారుణం

రేపటి రోజున ఈ రాష్ట్రానికి సారథులు వారే

అభ్యర్థుల ఆందోళనకు మద్దతుగా నిలిచిన కేటీఆర్

హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): రేపటి రోజున ఈ రాష్ట్రానికి సారథులుగా వ్యవహరించబోయే గ్రూప్-1 అభ్యర్థులను గొడ్లు, పశువుల మాదిరిగా చూడడం దారుణమని బీఆర్ఎస్

మిగతా 2 లో

## నిరుద్యోగులపై లాఠీచార్జ్‌ని ఖండించిన బండి సంజయ్

### గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా నిరసనలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి



హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 అభ్యర్థులు తమకు మద్దతుగా నిలవాలని శుక్రవారం కరీంనగర్ వెళ్లి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరారు. అలాగే పోలీసులు విచక్షణ రహితంగా తమపై లాఠీచార్జ్ చేశారని బండికి వివరించారు. దీంతో కేంద్ర

మిగతా 2 లో

## ముత్యాలమ్మ గుడి వద్ద లాఠీ చార్జ్ పై డీసీపీ వివరణ

### ఎంత సర్ది చెప్పిన హిందు సంఘాల కార్యకర్తలు వినలే



సికింద్రాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ముత్యాలమ్మ తల్లి దేవాలయం దగ్గర జరిగిన లాఠీ చార్జ్ పై నార్త్ జోన్ డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ ప్రెస్ మీట్ లో వివరణ ఇచ్చారు. మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ

మిగతా 2 లో



## రైతు భరోసా ఇస్తామని.. ఇవ్వకుండా రైతులకు మోసం

అన్ని మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలకు కేటీర్ పిలుపు

మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం

హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఈ ఖరీఫ్‌కు రైతు భరోసా లేనట్టే రైతు భరోసాపై సబ్ కమిటీ వేశాం. ఆ కమిటీ రిపోర్ట్ వచ్చాక వచ్చే సీజన్ నుంచి రైతు భరోసా వేస్తామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. మంత్రి తుమ్మల వ్యాఖ్యలపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగ్గొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా నేడు అన్ని మండల కేంద్రాల్లో

మిగతా 2 లో

## నేడు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం

తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి



తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో నాలుగు రోజులు వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఉత్తర

మిగతా 2 లో



## చైల్డ్ ట్రాఫికింగ్ నివారణపై హాఫ్ మారథాన్‌లో పాల్గొననున్న ఆర్పీఎఫ్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఈరోజు ఢిల్లీ హాఫ్ మారథాన్‌లో పాల్గొననుంది. రైల్వే నెట్‌వర్క్‌లో పిల్లల అక్రమ రవాణా నిరోధక ప్రయత్నాల గురించి హైలైట్ చేయడానికి మరియు అవగాహన పెంచడానికి మా లక్ష్యం రైళ్లలో పిల్లల అక్రమ రవాణాను నిరోధించండి అనే నినాదంతో ఆర్పీఎఫ్ పాల్గొంటుందని రైల్వే మంత్రిత్వ శాఖ తెలిపింది. దోపిడీ మరియు దుర్వినియోగం నుండి పిల్లలను రక్షించడానికి సమిష్టి చర్య యొక్క

మిగతా 2 లో

# ఇందిరమ్మ ఇళ్లపై మంత్రి పొంగులేటి కీలక ప్రకటన

**మొదటి పేజీ తరువాయి**

రాజకీయ అర్భాటంతో సరిపెట్టారని పొంగులేటి విమర్శించారు. మా ప్రభుత్వం అసంపూర్తి ఇళ్లను పూర్తి చేయించడంతో పాటు కొత్తగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. ప్రభుత్వానికి నిధుల కొరత ఉన్న పేదల కోసం చేసే పథకాల విషయంలో రాజీ పడలేదన్నారు. హైదరాబాద్ కలెక్టరేట్ గోషామహల్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజా సింగ్, గణేష్, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు. 144 మంది లబ్దిదారులకు పట్టాల పంపిణీ చేశారు. మేడ్చల్ జిల్లాలోని రాంపల్లిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్స్ కేటాయించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... దీపావళి పండగ కొత్త ఇంట్లో జరుపుకునేలా పండగకు ముందే ఇళ్లు ఇస్తున్నామన్నారు. రాంపల్లి డబుల్ బెడ్ రూమ్స్ లో అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నామని, లబ్ధిదారులు ఇంటిని, ఇంటి పరిసరాలను మంచిగా ఉంచుకోవాలని సూచించారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు

**మొదటి పేజీ తరువాయి**

విమర్శించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, కానీ కేసుల ఫలితాలు, స్వభావం ఆధారంగా న్యాయస్థానం పనిని అంచనా వేయొద్దన్నారు. పార్లమెంటులో ప్రతిపక్షంగా వ్యవహరించడం సుప్రీంకోర్టు బాధ్యత కాదని స్పష్టం చేశారు. అత్యున్నత న్యాయస్థానం గత 75ఏళ్లలో ఎంతో అభివృద్ధి చెందిందని, దానిని అలాగే కొనసాగించాలని తెలిపారు. ప్రధాన కేసులపై మాత్రమే దృష్టి పెట్టాలనే భావన న్యాయమూర్తుల్లో ఉందని, కానీ ఆ అభిప్రాయం సరికాదన్నారు. సుప్రీంకోర్టు ప్రజల న్యాయస్థానం అని, దాని పాత్రను మరింత కీలకంగా కొనసాగించాలని తెలిపారు. నిర్ణయాలు అనుకూలంగా ఉన్నప్పుడు కోర్టును ప్రశంశిస్తారని, కానీ తీర్పులు సరిగా లేకపోతే విమర్శలు సైతం ఎదురవుతాయని నొక్కి చెప్పారు. ఇది చాలా ప్రమాదకర విషయంగా తాను భావిస్తున్నానని చెప్పారు. లైవ్ టెలికాస్ట్ అనేది సుప్రీంకోర్టు పనిని ప్రజల హృదయాల్లోకి తీసుకెళ్లిందని కొనియాడారు.

# ఈ నెల 26న సమావేశం కానున్న కేబినెట్

**మొదటి పేజీ తరువాయి**

అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలపై కేబినెట్ డిస్కస్ చేయనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వస్తే రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఒక ఎకరానికి రూ. 15 వేలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.రైతు భరోసా మార్గదర్శకాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ చేసింది. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ రైతు భరోసా గైడ్ లైన్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపైనా కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించటం, ఇప్పటికే హైడ్రాకు చట్టబద్ధత కల్పించటం లాంటి అంశాలతో పాటు మూసీ ప్రక్షాళన విషయంలో ఎలా ముందుకెళ్లాలి అనే అంశంపై ఈ భేటీలో చర్చించనున్నట్టు తెలుస్తోంది. మరోవైపు రానున్న శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా కేబినెట్ చర్చించే అవకాశం ఉంది. ఆయా అంశాలపై అసెంబ్లీలో చర్చించేందుకు ఆసక్తి చూపుతున్న ప్రభుత్వం శీతాకాల అసెంబ్లీ సమావేశాలను వీలైనంత ముందుకు తేవాలని భావిస్తున్నట్లుగా సమాచారం.

# గ్రూప్-1 ఆందోనలపై మంత్రి పొన్నం నివాసంలో మంత్రులు చర్చ

తెలంగాణ బ్యూరో, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 అభ్యర్థుల నిరసనలతో హైదరాబాద్ మహానగరం అట్టుడికిపోతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. గ్రూప్స్ అభ్యర్థుల డిమాండ్లు, జీవో 29 రద్దుపై మంత్రి పొన్నం ప్రభాకర్ నివాసంలో మంత్రులు చర్చించినట్లు తెలుస్తోంది. ఈ చర్చలకు మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి శ్రీధర్ బాబు, దామోదర రాజనర్సింహ, కొండా సురేఖలతో పాటు కాంగ్రెస్ పీసీసీ ఛీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు. కాగా గ్రూప్-1 అభ్యర్థుల డిమాండ్లపై సుదీర్ఘంగా చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే గ్రూప్-1 అభ్యర్థుల డిమాండ్లు, జీవో 29 రద్దుపై నేడు ఉదయం కీలక ప్రకటన చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందనే దానిపై గ్రూప్-1 అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.


# చైల్డ్ ట్రాఫికింగ్ నివారణపై హాఫ్ మారథాన్‌లో పాల్గొననున్న ఆర్పీఎఫ్

**మొదటి పేజీ తరువాయి**

ఆవశ్యకత మరియు ఆవశ్యకతను నొక్కి చెప్పడం ఆర్పీఎఫ్ లక్ష్యం అని ఇది హైలైట్ చేసింది. ఈ కార్యక్రమంలో 26 మంది ఆర్పీఎఫ్ సభ్యులు హాఫ్ మారథాన్‌లో పాల్గొంటారు, ఈ ఉదాత్తమైన లక్ష్యం పట్ల ఆర్పీఎఫ్ యొక్క బలం, ఐక్యత మరియు నిబద్ధతకు ప్రతీక. ప్రజల నిశ్చితార్థాన్ని మెరుగుపరచడానికి, RPF బ్యాండ్ రైల్ భవన్ సమీపంలో పరుగు మార్గం పక్కన ప్రత్యక్షంగా ప్రదర్శిస్తుందని, ఇంటరాక్టివ్ మరియు సహాయక వాతావరణాన్ని సృష్టిస్తుందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చొరవకు మద్దతు ఇవ్వాలని మరియు పిల్లల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా చురుకైన స్టాండ్ తీసుకోవాలని ఆర్పీఎఫ్ ప్రజలకు పిలుపునిచ్చింది.

# గ్రూప్-1 అభ్యర్థులను పశువుల మాదిరిగా చూడడం దారుణం

**మొదటి పేజీ తరువాయి**




వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. మాది ప్రజా పాలన అని ఫోజులు కొట్టిన సీఎం రేవంత్ రెడ్డి. ఎందుకు నిర్బంధం తీసుకొచ్చారో చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. గ్రూప్-1 అభ్యర్థుల ఆందోళనకు మద్దతుగా కేటీఆర్ మాట్లాడారు. జీవో 29 వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అభ్యర్థులు భారీగా నష్టపోతున్నారని గ్రూప్-1 అభ్యర్థులు తెలుపుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన 95 శాతం లోకల్ రిజర్వేషన్లను కూడా తుంగలో తొక్కుతున్నారు. ఈ రోజు ఎక్కువ మంది నాన్ లోకల్ అభ్యర్థులకు అధిక ప్రయోజనం కల్పించేలా ఈ ప్రభుత్వం చర్యలు ఉన్నాయని వారు వాపోతున్నారు. అదే విధంగా తెలుగు అకాడమీ పుస్తకాలను ప్రామాణికంగా కాకుండా వికీపిడియాను ప్రామాణికంగా తీసుకోవాలంటూ అర్థం లేని వాదన చేస్తున్న ఈ ప్రభుత్వానికి సూటిగా ప్రశ్నలు సంధిస్తూ గత నాలుగు రోజులుగా ఎండనక వాననక, పగలనక, రాత్రనక గ్రూప్-1 అభ్యర్థులు ఆందోళన చేస్తున్నారు. గ్రూప్-1 అభ్యర్థుల పట్ల ఈ ప్రభుత్వం తీరు శోచనీయం, బాధాకరం. 3 లక్షల మంది ప్రిలిమ్స్ రాస్తే మెయిన్స్‌కు 30 వేల మంది క్వాలిఫై అయ్యారు. ఆ 30 వేల మందిలో కాబోయే డీఎస్పీలు, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. అలాంటి వారిని ఈ ప్రభుత్వం గొడ్లు, పశువుల మాదిరిగా చూస్తుంది. ఇది దారుణం. కనీసం చర్చలకు కూడా పిలవడం లేదు. కనీసం సీఎం రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతి కుమారి, టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి స్పందించడం లేదు. ఇది పూర్తిగా బాధ్యతారాహిత్యం అని కేటీఆర్ మండిపడ్డారు.

**ఆనాడు ఓట్లు వేయించుకుని ఇవాళ మోసం**

రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి అశోక్ నగర్ వెళ్లి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. ఆనాడు ఓట్లు వేయించుకుని, ఇవాళ మోసం చేస్తున్న వైనం.. వారి మాటలను ఆలకించలేని పరిస్థితి ఏదైతే ఉందో ఇది నిజంగా బాధాకరం. తెలంగాణలోని నిరుద్యోగ యువత బాధలో ఉంది. ఈ గ్రూప్-1 అభ్యర్థులే రేపు తెలంగాణ రాష్ట్రానికి సారథులుగా వ్యవహరించనున్నారు. అలాంటి వారిని ప్రభుత్వం ఇంత ఘోరంగా చూస్తుంది. మరి మిగతా వారిని ఎలా చూస్తుందో ఆలోచించాల్సిన అవసరం ఉంది. రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి ఏ కారణం చేత గ్రూప్-1 వాయిదా వేయడంలో చెప్పాలి. అభ్యర్థులను పిలిచి మాట్లాడాలని రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# కులగణన సర్వే కోసం సర్కార్ ప్రణాళికలు

**మొదటి పేజీ తరువాయి**



ప్రజలను అడిగేందుకు రాష్ట్ర ప్రణాళిక శాఖ ముసాయిదాను తయారుచేసింది. ఒక్కో కుటుంబంలోని వారి సమాచారం సేకరించేందుకు మొత్తంగా 60 ప్రశ్నలను రూపొందించారు. ఇందులో సగం కుటుంబ నేపథ్యంపై ఉండగా మిగిలిన సగం వ్యక్తిగత వివరాలకు సంబంధించినవి.

**తప్పిదాలు లేకుండా చర్యలు**

ఈ ప్రశ్నల్లో ఏవి అవసరమో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. రాష్ట్రంలో బీసీ కులాల వారు ఎందరనే లెక్కల కొసమే రేవంత్ సర్కార్ ఈ సర్వే చేపట్టింది. వాళ్లతో పాటుగా రాష్ట్ర ప్రజల్లో ప్రతీ ఒక్కరం కులం, ఉపకులం ఏంటి, స్థానికంగా కులాల పేర్లలో ఏమైనా మార్పులు జరిగాయా ఇలాంటి వివరాలన్నీ కూడా సేకరిస్తారు. ఎవరిదైనా కులం పేరు తప్పుగా నమోదైతే భవిష్యత్తులో అనేక రకాలుగా నష్టం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. తప్పుడు వివరాలు నమోదు కాకుండా స్థానిక అధికారులు పటిష్ఠంగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కుటుంబ సభ్యుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగానే భవిష్యత్తులో సంక్షేమ పథకాలతో పాటు అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనుంది. ప్రతీ ఒక్కరి ఆధార్ కార్డు, పాన్ కార్డ్, మొబైల్ నంబర్లతో పాటు వివిధ వివరాలను నమోదు చేస్తారు. విద్యార్హత, ఉద్యోగం, సొంత ఇల్లు, కారు , బైకు వంటివి ఉన్నాయా అని ఇలా పూర్తి సమాచారాన్ని సేకరించనున్నారు. జనాభా లెక్కలకన్నా ఎక్కువ సమాచారాన్ని ఈ సర్వే నుంచి ప్రభుత్వం సేకరించనున్నట్లు తెలుస్తోంది.

**1.10 కోట్లకు పైగా కుటుంబాలు**

తెలంగాణలో ప్రస్తుతం 3.80 కోట్లకు పైగా జనాభా ఉన్నారు. మొత్తం కుటుంబాల సంఖ్య 1.10 కోట్లు దాటి ఉంటుందని అంచనా. దీనికి తగ్గట్టుగానే సిబ్బంది నియామకానికి ప్రణాళికశాఖ ప్రతిపాదనలు రూపొందించింది. అయితే ప్రతీ 150 కుటుంబాలకు ఓ సర్వే గణకుడిని నియమిస్తారు. ఈ లెక్కన చూసుకుంటే మొత్తం 75 వేల మంది అవసరం ఉంటుంది. వీళ్లపై పర్యవేక్షకులుగా మరో 15 వేల మంది వరకు అవసరం అవుతుంది. ఇందుకోసం వీళ్లందరినీ నియమించేందుకు అన్ని శాఖల సిబ్బంది వివరాలను సేకరిస్తున్నారు. అయితే ఉపాధ్యాయులను ఇలాంటి సర్వేలకు పంపించొద్దని గతంలో కోర్టు తీర్పులున్నాయి. ఈ నేపథ్యంలో విద్యాశాఖలోనే టీచర్లు కాకుండా 15 వేల మంది ఇతర ఉద్యోగులను ఈ సర్వే కోసం నియమించనున్నారు. ప్రతీ ప్రభుత్వశాఖలో ఎంతమందిని తీసుకోవాలనేది జిల్లాలవారీగా వివరాలు పంపాలని కలెక్టర్లకు సూచనలు చేశారు. ఇక గ్రేటర్ హైదరాబాద్లో చూసుకుంటే కోటికి పైగా జనాభా ఉన్నారు. దీంతో ఇక్కడే 30 వేల మందికి పైగా గణకులు అవసరమవుతారని అధికారులు భావిస్తున్నారు.

**60 రోజుల్లో పూర్తి చేయాలి.**

జిల్లాల్లో కుటుంబాల సంఖ్య ఆధారంగా కనీసం 2500 నుంచి 3 వేల మంది ఉద్యోగులను అన్నిశాఖల నుంచి ఈ సర్వే కోసం పంపిస్తారు. వీళ్లందరూ కూడా 15 రోజుల పాటు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తారు. ఒకసారి సర్వే పూర్తయ్యాక వివరాలు పక్కాగా సేకరించారా లేదా అని కూడా ఆ తర్వాత తనిఖీ సర్వే కూడా చేయాలని అధికారులు యోచిస్తున్నారు. ఈ నెలఖారులోగా సర్వేను ప్రారంభించేందుకు ముమ్మరంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తం 60 రోజుల్లోగా సర్వే నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని లక్ష్యం పెట్టుకున్నారు.

# రైతు భరోసా ఇస్తామని.. ఇవ్వకుండా రైతులకు మోసం

**మొదటి పేజీ తరువాయి**



నిరసన కార్యక్రమాలకు బీఆర్ఎస్ పార్టీ పిలుపునిచ్చింది. ఈ మేరకు పార్టీ శ్రేణులకు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఎకరానికి రూ. 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులకు మోసం చేసిన కాంగ్రెస్ తీరుని ఎండగట్టాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ సూచించారు. ఎద్దు ఏడ్చినా ఎవుసం, రైతు ఏడ్చినా రాజ్యం బాగుపడదంటారని కేటీఆర్ వ్యాఖ్యానించారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని విధాలుగా రైతును ఏడిపిస్తున్న కాంగ్రెస్‌కు అన్నదాతల ఉసురు తప్పదని అన్నారు. రైతు భరోసాకు డబ్బులు లేకపోవటంతోనే సబ్ కమిటీ అంటూ డ్రామాలు స్టార్ట్ చేశారని విమర్శించారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు. మేము రూ. 15 వేలు ఇస్తామన్న సిపాయి ఎక్కడపోయాడని కేటీఆర్ ప్రశ్నించారు.

# నిరుద్యోగులపై లాఠీ చార్జ్ ని ఖండించిన బండి సంజయ్

**మొదటి పేజీ తరువాయి**

మంత్రి బండి సంజయ్ నిరుద్యోగులపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. అనంతరం తాను అశోక్ నగర్ వచ్చి గ్రూప్-1 అభ్యర్థులకు మద్దతుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు శనివారం ఉదయం హైదరాబాద్ చేరుకున్న బండి పార్టీ కార్యకర్తలు అనుబంధ సంస్థలతో కలిసి గ్రూప్-1 అభ్యర్థులతో పాటు వారికి మద్దతుగా నిరసనలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పాలనపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అలాగే చలో సెక్రటేరియట్ కు పిలుపు నిచ్చారు. ఈ క్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి తెలంగాణ సీఎస్ శాంతి కుమారి ఫోన్ చేసింది. గ్రూప్-1 అభ్యర్థులకు సంబంధించిన జీవో 29 పై చర్చించడానికి సచివాలయానికి రావాలని ఆమె ఈ సందర్భంగా బండి సంజయ్ కు పిలుపునిచ్చారు. ఒక వేళ బండి సంజయ్ రావడం కుదరకపోతే తన బృందాన్ని చర్చలకు పంపాలని, ఈ ఆందోళనను విరమించాలని సీఎస్ శాంతికుమారి విజ్ఞప్తి చేశారు.

# నేడు బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం

**మొదటి పేజీ తరువాయి**

తమిళనాడు తీరప్రాంతాన్ని ఆనుకొని ఉన్న ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో కొనసాగుతుందని ఎత్తుకు వెళ్లేకొద్దీ నైరుతిదిశగా వంగి ఉందని తెలిపింది. మరో ఆవర్తనం అండమాన్ సముద్రప్రాంతంలో సగటున సముద్రమట్టానికి రూ.5.8 కిలోమీటర్ల ఎత్తులో ఉందని పేర్కొంది. సోమవారం నాటికి అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశం ఉందని ఉత్తర వాయువ్య దిశగా ప్రయాణిస్తూ 23న వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వివరించింది. ఇక శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, నల్గొండ, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే అవకాశం ఉందని వివరించింది. అలాగే, సోమ, మంగళవారాల్లోనూ పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ముత్యాలమ్మ గుడి వద్ద లాఠీ చార్జ్ పై డీసీపీ వివరణ

**మొదటి పేజీ తరువాయి**

హిందు సంఘాలు శనివారం శాంతియుత బంద్ కు పిలుపునిచ్చారు. 3000 మంది పబ్లిక్ తో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో రెండు గ్రూపులుగా విడిపోయి ఒక గ్రూప్ హోటల్ దగ్గర, మరో గ్రూప్ దేవాలయం దగ్గర గుమిగూడారని నార్త్ జోన్ డీసీపీ తెలిపారు. ముత్యాలమ్మ దేవాలయం దగ్గర ఉన్న ఆందోళనకారులు దగర్లో ఉన్న మజీద్ పై దాడి చేసే ప్రయత్నం చేశారు. అక్కడున్న పోలీసులు ఎంత సర్ది చెప్పిన హిందు సంఘాల కార్యకర్తలు వినలేదు. కాలనీవాసులు వారికి సపోర్టు చేశారు. అదేసమయంలో కొంత మంది యువకులు పోలీస్ ఫోర్స్ పై రాళ్లు, చెప్పులు, కుర్చీలతో దాడి చేయడం ప్రారంభించారు. సుమారు 12 మంది పోలీస్ సిబ్బంది గాయాలయ్యాయి. పరిస్థితి కంట్రోల్ చేయడానికి లాఠీ ఛార్జ్ చేయాల్సి వచ్చిందని డీసీపీ రష్మీ పెరుమాళ్ చెప్పారు. లాఠీ ఛార్జ్ పై సోషల్ మీడియాలో పుకార్లు చక్కర్లు కొడుతున్నాయని.. ప్రజలకు వాస్తవాలు తెలియడానికే మీడియా సమావేశం ఏర్పాటు చేయాల్సి వచ్చిందని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ స్పష్టంగా వివరించారు.

# అనుమతులు ఉన్న వాళ్ళు హైడ్రాకు భయపడద్దు



హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): అనుమతులు ఉన్న వాళ్ళు హైడ్రాకు భయపడాల్సిన అవసరం లేదన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అలాగే, పేదలు ఎవరైనా ఫామ్‌హౌస్‌లు కట్టుకోగలుగుతారా.. ప్రశ్నించారు. బుల్డోజర్ సిద్ధంగా ఉంచాను ఎవరు అడ్డం వచ్చి పడుకుంటారో రండి అంటూ సీరియస్ కామెంట్స్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి శనివారం చార్మినార్ వద్ద మాట్లాడుతూ తెలంగాణలో అక్రమార్కుల కంటికి కునుకు లేకుండా చేస్తాను. ఈరోజు మూసీ దగ్గరికే వచ్చా సవాలు విసిరిన హరీష్ ఎక్కడ పోయాడు?. హైడ్రా అనగానే ఈటల, హరీష్, కేటీఆర్ బయటకి వచ్చారు. హైడ్రాకి పేదలు ఎవరూ భయపడడం లేదు. చెరువులు, నాలాలు ఆక్రమించుకున్న వాళ్లు భయపడుతున్నారు. అనుమతులు ఉన్న వాళ్ళు హైడ్రాకు భయపడాల్సిన అవసరం లేదు. అధికారులు అడిగినప్పుడు మీ అనుమతి పత్రాలు చూపించండి. రాష్ట్ర అభివృద్ధి అడ్డుకోవడానికి కొందరు ప్రయత్నిస్తున్నారు. ఆర్థిక ఉగ్రవాదుల భరతం పడతాం. రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఎవరూ భయపడకండి. పెద్దలను కట్టడి చేసి పేదలకు పంచుతాం. నిర్వాసితులను అన్ని రకాలుగా ఆదుకుంటాం. మురికిలో మునిగి ఇబ్బందులు పడుతున్న వాళ్ళకి సాయం చేస్తాం. హైడ్రా వేరు, మూసీ ప్రక్షాళన వేరు. పేదలు తాగే నీళ్ళలో డ్రైనేజీ కలిపే వాళ్ళని చెరువులో తొక్కుతాం, బుల్డోజర్ ఖాళీగా ఉంచాను. ఎవరు అడ్డం వచ్చి పడుకుంటారో రండి. కేటీఆర్ ఫామ్ హౌస్ అక్రమంగా కట్టుకోలేదా పోయి చూద్దాం రండి. అజీజ్ నగర్‌లో హరీష్ ఫామ్ హౌస్ లేదా?. తన ఫామ్‌హౌస్ మీదికి బుల్డోజర్ వస్తుందని కేటీఆర్, హరీష్ భయపడుతున్నాడు. హరీష్, కేటీఆర్ ఫామ్ హౌస్ దగ్గరికి నిజనిర్ధారణ కమిటీని పంపిస్తాం. మూసీని అడ్డం పెట్టుకొని వాళ్ళ ఇళ్లను కాపాడుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు' అంటూ కామెంట్స్ చేశారు.

# గ్రూప్ 1 ఆందోళనలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షను వాయిదా వేయాలని కోరుతూ అభ్యర్థులు చేస్తోన్న ఆందోళనలపై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారు. 2024, అక్టోబర్ 19న రాజేంద్ర నగర్లోని పోలీస్ అకాడమీలో జరిగిన పోలీస్ ఫస్ట్ డ్యూటీ మీట్ క్లోజింగ్ సెర్మనీ ఈవెంట్కు రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామకాలు చేపట్టలేదు. మేం అధికారంలోకి వచ్చాకే వేలాది కొత్త ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఒక్కసారి గ్రూప్ 1 నియామకాలు జరగలేదని, అందుకే ఇంకా కాలాయాపన చేయకూడదని గ్రూప్ 1 పరీక్షలు తొందరగా నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. తరచూ పరీక్షల వాయిదా పడటం వల్ల విద్యార్థులు నష్టపోతున్నారన్న రేవంత్ రెడ్డి, అశోక్ నగర్లో గ్రూప్ 1 అభ్యర్థులను కొందరు కావాలనే రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఒక్కసారి నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత నిబంధనలు మార్చడం సరికాదని అలా మారిస్తే కోర్టులు ఊరుకోవని క్లారిటీ ఇచ్చారు. డీఎస్సీ పరీక్షలకు ముందు కూడా ఇదే రకంగా గందరగోళం సృష్టించారని.. కానీ తెలంగాణ ప్రభుత్వ వాదనను హైకోర్టు సమర్థించిందని గుర్తు చేశారు. వాయిదాల వల్ల విద్యార్థులు ఇతర ఉద్యోగాలు చేసుకోలేని పరిస్థితి ఉంటుందని కొన్ని పార్టీల మాయమాటలు నమ్మి మోసపోవద్దని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

## దిగుమతుల నుంచి ఎగుమతుల స్థాయికి....

ప్రపంచాన్ని గడగడలాడించిన కరోనా వైరస్ మహమ్మారి ఆర్థిక వ్యవస్థలను చిన్నాభిన్నం చేసింది.. ఇప్పుడిప్పుడే పలు దేశాలు కోలుకుంటుంటుండగా.. మరికొన్ని దేశాలు అలానే ముందుకు సాగుతున్నాయి.. అయితే.. భారతదేశం అలా కాదు.. ఆర్థిక వ్యవస్థే కాదు.. ఎన్ని అవాంతరాలు వచ్చినా ధీటుగా ఎదుర్కొనేందుకు సిద్ధమవ్వడంతోపాటు.. మరింత బలంగా మారింది.. దానికి ప్రధాన కారణం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే.. కరోనా తర్వాత.. ప్రధాని మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంది.. ఆర్థిక వ్యవస్థను గట్టెక్కించేందుకు పలు సంస్కరణలు తీసుకువచ్చింది. దీంతో విదేశీ పెట్టుబడులు సైతం భారీగా పెరిగాయి.. మేక్ ఇన్ ఇండియా.. ఆత్మనిర్భర్ భారత్, సబ్ కా సాత్ సబ్ కా వికాస్.. లాంటి నినాదాలతో పెట్టుబడులను ఆకర్షించింది. అంతేకాకుండా.. పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా సంస్కరణలు, మార్గనిర్దేశం, సహాయ సహకారాలను పెంచడం కూడా వ్యాపార వర్గాలను ఆకట్టుకునేలా చేసింది.. దానికి నిదర్శనం సెమీ కండక్టర్స్ రంగంలో భారీ పెట్టుబడులు.. మొబైల్ తయారీ యూనిట్లు పెరగడం.. ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీలు), బ్యాటరీలు వాటి సంబంధిత పరిశ్రమలు పెరగడం..మోదీ 2.0 కి మించి? ఇప్పుడు 3.0 సర్కార్ పాలన అన్ని వర్గాలను ఆకట్టుకోవడంతోపాటు.. ఆర్థిక వ్యవస్థకు ఊతమిచ్చేలా దూసుకెళ్తోంది.. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే నాటికి అంటే.. 2047లో భారత్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలని.. వికసిత్ భారత్ నినాదంతో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మక నినాదంతో ముందుకు సాగుతోంది.. ఆర్థిక శ్రేయస్సు, సామాజిక పురోగతి, పర్యావరణ స్థిరత్వం ఇలా అన్ని విషయాలతోపాటు.. తిరుగులేని శక్తిగా మార్చాలన్నదే ప్రధాని మోదీ నినాదం.. సంకల్పం.. దానికోసం ఇప్పటికే.. దూరదృష్టితో రోడ్ మ్యాప్ ను సిద్ధం చేస్తున్నారు.ముఖ్యంగా ఎంఎస్ఎంఈ (స్టార్టప్‌లు) సెక్టర్లను విస్తరించడం, ప్రోత్సాహకాలను అందించడం నుంచి వ్యాపార రంగానికి మరింత ఉత్సాహాన్ని ఇచ్చేలా నిర్ణయాలను తీసుకుంటోంది.. అలాగే ప్రతి రంగంలో కూడా ఆవిష్కరణలను ప్రోత్సహిస్తోంది.. డిజిటల్ ఇండియా నినాదంతో డిజిటల్ కనెక్టివిటీ, యూపీఐ పేమెంట్స్ పెరగడం, టెలికాం రంగంలో మార్పులు.. ప్రతి మూలకు ఇంటర్నెట్ సౌకర్యం.. ఇలా అన్ని రంగాల్లో సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థకు దోహదపడు తున్నాయి.భారతదేశం గత దశాబ్దంలో మొబైల్ ఫోన్స్ ను దిగుమతి చేసుకుంటే.. ఇప్పుడు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగింది. ఇప్పుడు మొబైల్ ఫోన్ల యూనిట్లు 200పైగా ఉ న్నాయి.. ప్రస్తుతం ఏకంగా ఆరు రెట్లు మొబైల్స్ను ఇండియాలోనే తయారు చేస్తున్నాం.. ఎగుమతి చేస్తున్నాం.. మేక్ ఇన్ ఇండియా అని చాటిచెబుతున్నాం.. అంటే.. మన సాంకేతిక పరిజ్ఞానం ఎంతలా పెరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు..ప్రపంచ ఉఆఖ ర్యాంకింగ్ 2024 జాబితా ప్రకారం.. భారతదేశం ప్రపంచంలో ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది.. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, చైనా, జపాన్, జర్మనీ తర్వాత భారత్ ఉంది.. కరోనా నష్టం నుంచి దేశ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా కోలుకోవడానికి 12 ఏళు పడుతుందని భారతీయ రిజర్వు బ్యాంకు నివేదిక తెలిపింది.. అయితే.. ఈ నివేదికలు, అంచనాల మధ్య ఆర్థిక వ్యవస్థలో భారత్ మరింత ముందుకు చేరుకుంటుందని.. వ్యాపార రంగంతోపాటు.. అన్ని రంగాల్లో ఇదే దూకుడును ప్రదర్శిస్తుందని వ్యాపార దిగ్గజాలు పేర్కొంటుండం ఆసక్తికరంగా మారింది.భారతదేశం బలమైన ఆర్థిక వృద్ధిగా కొనసాగుతుందని ఒపెక్ అంచనా వేసింది.. ఒపెక్ తన తాజా నెలవారీ అప్‌డేట్‌లో అక్టోబరులో భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధిలో స్వల్ప క్షీణతను చవిచూసిందని అయినప్పటికీ.. తిరుగులేని శక్తిగా అవతరిస్తుందని తెలిపింది. 2024-25లో 6.8 శాతంతో వృద్ధిని సాధిస్తుందని పేర్కొంది. భారతదేశ ఆర్థిక వ్యవస్థ 2024 రెండవ త్రైమాసికంలో స్వల్పంగా మందగమనాన్ని ఎదుర్కొంది.. మొదటి త్రైమాసికంలో 7.8% నుంచి 6.7% వార్షిక వృద్ధిని నమోదు చేసింది. ఈ మందగమనానికి ప్రధానంగా ఎన్నికల సీజన్‌లో ప్రభుత్వ వ్యయం తగ్గుముఖం పట్టింది. మందగమనం ఉన్నప్పటికీ, 2021 నుండి ఆర్థిక వ్యవస్థకు సగటున 54% సహకారం అందించిన సేవల రంగం, గత త్రైమాసికంలో 6.7%తో పోలిస్తే, 2ఖ24లో వృద్ధి 7.2%కి వేగవంతమై, స్థితిస్థాపకతను కనబరిచింది. సెప్టెంబరులో నిరుద్యోగం రేటు ఆగస్ట్‌లో 8.5% నుంచి 7.8%కి తగ్గడంతో కార్మిక మార్కెట్లో సానుకూల ధోరణిని నివేదిక హైలైట్ చేసింది. 2024 పూర్తి సంవత్సరానికి భారతదేశ ఆర్థిక వృద్ధి దాని మునుపటి అంచనాలకు అనుగుణంగా 6.8% వద్ద బలంగా ఉంటుందని ాఖఇఅ అంచనా వేసింది. ప్రభుత్వ మద్దతు, ఎన్నికల తర్వాత పునరుద్ధరించబడిన వ్యయం, నిరంతర వినియోగదారుల వ్యయం సంవత్సరం ద్వితీయార్థంలో వృద్ధిని పెంచుతాయని భావిస్తున్నట్లు తెలిపింది.మోదీ ప్రభుత్వం డిజిటల్ కనెక్టివిటీ ప్రాముఖ్యతను గుర్తించి.. అభివృద్ధికి బాటలు వేసింది. ఆదిత్య బిర్లా గ్రూప్ చైర్మన్ కుమార్ మంగళం బిర్లా పేర్కొన్నారు. చిన్న చిన్న అవసరాలను సైతం గుర్తించి ఎన్నో అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు. సాధికారత, సమ్మిళిత డిజిటల్ దేశం వైపు మమ్మల్ని నడిపించడానికి కృషిచేస్తామన్నారు.

# భూ సమస్యలు, అట్రాసిటీ కేసులు సత్వరమే పరిష్కరించాలి

- ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి
- ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు
- రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్: బక్కి వెంకటయ్య
- జిల్లా కలెక్టర్, ఎస్పిల పనితీరు భేష్ : చైర్మన్ కితాబు





ములుగు జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, అట్రాసిటీ కేసులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, అధ్యక్షతన ఎస్ పి షబరిష్, కమిషన్ సభ్యులు కుస్రం నీలాదేవి, రాంబాబు నాయక్, రేణిగుంట్ల ప్రవీణ్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్, అట్రాసిటీ కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ములుగు జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పి శభరిష్ పుష్ప గుచ్ఛాలు ఇచ్చి ఘన స్వాగతం పలికినారు. అనంతరం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ కలెక్టర్ కార్యాలయంలో పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చొరవ చూపాలన్నారు. అన్ని రకాల పెండింగ్ కేసులను 15 రోజుల్లో పరిష్కరించాలని సూచించారు. ఎవరు కూడా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని చైర్మన్ సూచించారు. ఎస్సీ, ఎస్టీలు, ఇతర అణగారిన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే ఎంతమాత్రం ఉపేక్షించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కమిషన్ చైర్మన్ వెంకటయ్య కలెక్టర్, ఎస్.పీలకు సూచించారు. పోలీస్ స్టేషన్లలో ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానం పక్కాగా అమలు జరిగేలా చూడాలని, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరిగేలా రెవెన్యూ, పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయాలని హితవు పలికారు. ఎస్సీ, ఎస్టీలను వేధింపులకు గురి చేసే అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంటోందని అన్నారు.

ఎక్కడైనా ఎస్సీ, ఎస్టీలకు సమస్యలు ఎదురైతే అక్కడికి కమిషన్ వెళ్లి వారి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తోందని తెలిపారు. ప్రతీ నెల చివరి వారంలో సివిల్ రైట్స్ డే, ప్రతి మూడు నెలలకు ఒకసారి తప్పనిసరిగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పి శబరిష్ చక్కగా పని చేస్తున్నారని జిల్లా ప్రజలలో మంచి పేరు వినిపిస్తోందని ఈ సందర్భంగా చైర్మన్ వారిని అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయా సమస్యలపై బాధితుల నుండి విజ్ఞాపనలు స్వీకరించారు. ఈ సమావేశంలో డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు, ఆర్డీఓ కె. సత్య పాల్ రెడ్డి, జిల్లా ఎస్సీ , బిసి సంక్షేమ అధికారులు లక్ష్మణ్ నాయక్, రవిందర్ రెడ్డి, ఎస్సి కార్పొరేషన్ ఈ డి తుల రవి, జిల్లా అధికారులు, తాహసిల్దార్లు, ఎం పి డి ఓ లు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలపై చర్యలు చేపట్టాలి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): భూమి కొనుగోలు పథకంలో ఇచ్చిన భూముల్లో బోర్లు వేసేందుకు చర్యలు చేపట్టాలి. ఎస్సి, ఎస్టీ అవాసాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలి. ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక.నిధులు పక్కదారి పడితే అధికారులకు కఠిన చర్యలు తప్పవు రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య. ఎస్సి, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి కార్యాచరణ సిద్ధం చేయాలని రాష్ట్ర ఎస్సి, ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరేలతో కలిసి ఎస్సి, ఎస్టీ అట్రాసిటీ కేసులు, భూ సమస్యలు, సర్వీస్ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ ఈ సమావేశంలో ఎస్సి, ఎస్టీల సమస్యల సమస్యలపై కోలంకషంగా చర్చించామని తెలిపారు. జిల్లా కలెక్టర్, ఎస్పి యువకులున్నారని అన్ని సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కేసులు పరిష్కారానికి కలెక్టర్, ఎస్పీ వారం రోజుల క్లియర్ చేస్తామని తెలిపారని అన్నారు. వారం రోజుల్లో అన్ని సమస్యలు పరిష్కరించి నివేదిక అందజేయాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో అలసత్వం వహించే అధికారులపై తప్పకుండా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. భారత రాజ్యాంగంలో ఇచ్చిన హక్కులను అనుభవించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని అందరు సమానమేనని వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. ప్రతినెల మూడు నెలలకు ఒకసారి తప్పక జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. అన్ని మండలాల్లో ప్రతి నెల చివరి వారంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహణపై కార్యాచరణ తయారు చేయాలని, దినోత్సవ సమాచారం కమిషన్ కు పంపాలని తాను, కమిషన్ సభ్యులు తప్పక పౌర హక్కుల దినోత్సవంలో పాల్గొంటామని తెలిపారు. దినోత్సవ నిర్వహణపై ముందస్తు సమాచా రం ఇవ్వాలని, ఇట్టి కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలని, ఎస్సి, ఎస్టీల హక్కుల గురించి, చట్టాలు గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తే సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించేందుకు అవకాశం ఉ ంటుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీలపై ఇన్ని సంవత్సరాల తర్వాత కూడా కొన్ని చోట్ల దాడులు జరుగుతున్నాయని సభ్య సమాజం తలదించుకునే పరిస్థితి అవుతుందని సూచించారు. కమిషన్ అన్ని జిల్లాల్లో పర్యటించి చట్టంలో అందరూ సమానమేననే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్సిల ఇండ్లు కూల్చారని బాధితులు తెలుపగా నివేదికలు అందచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాస్థాయిలో సమస్యలు. పరిష్కారం. కాకపోతే కమిషన్ కార్యాలయంలో దరఖాస్తు చేయాలని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోని అధికారులపై కమిషన్ కఠిన చర్యలు తీసుకుంతుందని హెచ్చరించారు. భూమి సమస్యలున్న మండలాల్లో గ్రామసభలు నిర్వహించి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. అట్రాసిటీ కేసుల్లో ఎలాంటి విచారణ అవసరం లేకుండా తక్షణమే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని పోలీస్ శాఖకు సూచించారు. ప్రతి నెలా ఇండస్ట్రీయల్ ప్రమోషన్ కమిటి సమావేశాలు నిర్వహించాని, ఎస్సి, ఎస్టీ లకు మంజూరైన యూనిట్లకు సబ్సిడీ నిధులు మంజూరు కృషి చేయాలని సూచించారు. పెండింగ్ వివరాలు కమిషన్ కు ఇస్తే మంజూరుకు ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని తెలిపారు. ఎస్సి, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా ఆ అవాసాలకు వినియోగించాలని, పక్కదారి పట్టిస్తే అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతకుముందు అన్ని శాఖల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్లు, మంచినీటి సరఫరా, ఉపాధికల్పన, పరిశ్రమల యూనిట్ల ఏర్పాటు, వ్యవసాయం, భూ కొనుగోలు పథకం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ. ఉప సంచాలకుల కార్యాలయం ఏర్పాటు కు ప్రతిపాదనలు అందచేయాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. పక్కాగా ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహించేందుకు కార్యచరణ ప్రణాళిక తయారు చేస్తామని అన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారులు పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి ఎస్సి, ఎస్టీ ల హక్కులు, చట్టం గురించి వివరించే విధంగా, అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు వారం రోజులు ముందుగానే సమా చారం ఇస్తామని తెలిపారు.

ప్రతి నెలా పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తున్నామని కానీ ఇక నుండి వర్గాల ప్రజలకు కార్యక్రమాలు నిర్వహణ, చట్టంపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. జిల్లా స్థాయిలో నిర్వహించే డిస్ట్రిక్ట్ కమిటీ సమావేశపు సమాచారం కమిషన్ చైర్మన్ కు వారం ముందుగానే అందిస్తామని తెలిపారు. జిలాల్లో భూములకు సంబంధించి 17 కేసులు పెండింగ్ ఉన్నాయని వారంలోపరిష్కరించి నివేదిక ఇస్తామని తెలిపారు. జిల్లాలో గిరిజన సంక్షేమ శాఖ డిడి పోస్టు ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు రాంబాబు నాయక్, కుసురం నీలాదేవి, రేణికుంట ప్రవీణ్, జిల్లా అటవీశాఖ అధికారి వసంత, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ లు విడుదల చేయాలి

- బీఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్



పరకాల, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా 6000 కోట్ల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని నేడు విలేకరుల సమావేశంలో బహుజన స్టూడెంట్స్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మంద సురేష్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి స్కాలర్షిప్లు విడుదల చేయక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరు ప్రైవేటు విద్యాసంస్థలు అదేవిధంగా వివిధ ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న క్రమంలో విద్యార్థులు సర్టిఫికెట్స్ కావాలని వెళితే స్కాలర్షిప్లు పడలేదు ఫీజులు చెల్లించి సర్టిఫికెట్లు తీసుకువెళ్లాలని విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు ఏమి చేయాలో అర్థం కాక కొంత మంది విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందుల పడుతు అప్పో సోప్పో చేసి కడుతున్నారు ఆర్థిక స్తోమత బాగాలేని విద్యార్థులు ఉద్యోగాలకు పై చదువులకు దూరమవుతున్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి నెలలు గడుస్తున్నా స్కాలర్షిప్స్ విషయంపై దృష్టి పెట్టకపోవడం చాలా బాధాకరం అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ లో ఉన్న 6000 కోట్ల స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అకాల వర్షాలతో నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలి



- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారపల్లి

నేరేడుచర్ల, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): అకాల వర్షాలతో పంట నష్టపోతున్న రైతాంగాన్ని ఆదుకోవాలనీ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా శనివారం అరిబండి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో వరి వంట పొట్ట పోసుకుంటుందని ఇలాంటి పరిస్థితుల్లో అకాల వర్షాల వల్ల పంట నేలకు ఒరిగిందని మండలంలోని రైతులకు తీవ్ర నష్టం వాటిల్లిందని, మండలంలోని గ్రామాల్లో పంటకు నష్టం వాటిల్లిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు వెంటనే యుద్ధ ప్రాతిపదికన నష్టం అంచనా వేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొదమ గుండ్ల నగేష్, కందగట్ల అనంత ప్రకాష్ మండల కార్యదర్శి సిరికొండ శీను, నాయకులు మచ్చ సోమయ్య కట్ట మధుబాబు, అల్వాల శ్రీధర్, మామిడి సైదులు బుడిగ ధనుంజయ, బొప్పన రాణమ్మ, పాలకురి రాములమ్మ, పర్సనబోయిన సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకంకు దరఖాస్తుల స్వీకరణ

మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): 2024-25 వ, విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వం విదేశీ విధ్యాలయములల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించ బడుచున్న అంబేడ్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకము ద్వారా షెడ్యుల్డ్ కులములకు చెందిన విద్యార్థులకు 20 లక్షల రూపాయల స్కాలర్ షిప్ అందించుటకు నిర్ణయించడమైనదని, యు. యస్.ఎ, యు కె, ఆస్ట్రేలియా, కెనడా, సింగపూర్, జర్మని, జపాన్, సౌత్ కొరియా న్యూజిలాండ్ విశ్వ విద్యాలయములల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ మొదలగు ప్రొఫెషనల్ కోర్సులల్లో చదువాలనుకుంటున్న యస్సీ విద్యార్థుల నుండి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి పి.నర్మద నేడు ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకము కొరకు చివరి తేది: 29-10-2024 కావున జిల్లాలోని అర్హులైన యస్సీ విద్యార్థులు ఈపాస్ వెబ్ సైట్లో www.telangana.epass.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకోవాలని, నిర్దిష్టమైన ఫార్మాట్లో అవసరమైన డాక్యుమెంట్లతో విద్యార్థులు ధరఖాస్తు చేసుకోవాలని ఈ పథకం నకు సంబంధించిన పూర్తి వివరాలు ఈపాస్ వెబ్ సైట్లో లో అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు.

# మామిడి సాగులో సస్య రక్షణ చర్యలు

## మేలైన యాజమాన్య పద్ధతులు పాటించాలి



మహబూబాబాద్ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న మరిపెడ, మహబూబాబాద్, నర్సింహులపేట తదితర మండలాలో సాగులో ఉన్న మామిడి తోటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మామిడి సాగును 13,006 ఎకరాలలో సాగు చేస్తున్నారని, మామిడి తోటలు ప్రస్తుతం ఇగురు, కొమ్మ దశలో వున్నాయని, మామిడి తోటలు ప్రతి సంవత్సరం కాపు కాయడానికి జులై–ఆగస్టు మాసాలలో కొమ్మ కత్తిరింపులు చేయాలని, ముదురు తోటలైతే పునరుద్ధరణ చేయాలని రైతులకు సూచించారు. జులై–ఆగస్టు మాసంలో దుక్కి దున్ని సిఫారసు చేసిన మోతాదులో సేంద్రియ, రసాయన ఎరువులు వేయాలని, పచ్చి రొట్ట ఎరువులు కూడా వేసి పూత సమయంలో కలియదున్నాలని మామిడి తోటలు త్వరలో మొగ్గ దశకు చేరుకొని పూతకు వచ్చే అవకాశం ఉంది కనుక లీటర్ నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్ కలిపి పిచికారి చేయాలని, మామిడి తోటలను ఆకుగూడు పురుగులు ఆశించి తోటను నష్టం చేస్తున్నాయని, నివారణకు లీటర్ నీటికీ రెండు మిల్లీ లీటర్ల క్లోరోపైరీఫాస్ ం ఒక మిల్లీ లీటర్ కరాటే కలిపి కాండం తో సహా చెట్టు మొత్తం తడిచే విధంగా పిచికారి చేయాలన్నారు. చెట్టు చుట్టూ నేల మీద కూడా పిచికారి చేయాలని, పిచికారి చేసే ముందు కర్ర సహాయంతో గూళు ్ల అన్ని తీసివేసి పిచికారి చేయాలన్నారు. లేనిచో ఈ పురుగు వచ్చే మొగ్గలను, పూతను తినేస్తుందని అన్నారు. క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం కొమ్మ కత్తిరింపులు, పునరుద్ధరణ, మల్చింగ్, సేంద్రియ పద్ధతులు, బిందు సేద్యంతో నీటి సరఫరా, ఫర్టిగేషన్ ద్వారా ఎరువులు ఇవ్వడం, పచ్చి రొట్ట వాడకం, అధిక సాంద్రతలో మొక్కలు వేయటం, ఎత్తు మడుల పద్ధతి పాటించడం, మార్కెట్ డిమాండ్ ఉన్న రకాలైన హిమాయత్, కేసరి, అల్ఫాన్సో వంటి పండు రకాలు, పచ్చడి రకాలు, నూతన రకాలు సాగు చేయాలని రైతులను కోరారు.

# దిర్శించర్లలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి పాలాభిషేకం



నేరేడుచర్ల, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): దిర్శించర్ల నుండి చిట్టపు వారి గూడెం మీదుగ ముత్యాలమ్మ కుంట గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణానికి 3 కోట్ల 20 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించిన రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు సివిల్ సప్లైశాఖ మాత్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కి దిర్శించర్ల చిట్టి వారి గూడెం ముత్యాలముకుంట గ్రామస్తులుతో కలిసి దిర్శించర్ల గ్రామంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా గుంతల మయమైన రహదారితో చాలా రకాల ఇబ్బందులు పడుతు గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే మంత్రులు చుట్టూ తిరుగుతూ మొరపెట్టుకున్నప్పటికిని కాని పని గత శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు7 నెలల లోనే రోడ్డుకు నిధులు మంజూరు చేయించినటువంటి రాష్ట్ర మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి మా గ్రామాల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్నవెంకటరెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ళసురేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య మండల ఎస్టీసెల్ అధ్యక్షులు పాండు నాయక్ మండల కిసాన్ సెల్ ఆధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి వెంకట సైదులు మార్కెట్ డైరెక్టర్ సైదిరెడ్డి కుర్రి శ్రీనివాస్ కర్ణ సైదిరెడ్డి శంబిరెడ్డి జొన్నలగడ్డ సైదులు బుర్రి శ్రీను గోపాల్ రెడ్డి బాల్రెడ్డి తురక సైదులు జలీల్ పిచ్చిరెడ్డి చిట్టపు వెంకటరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అదనపు షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): మల్లంపల్లి, జంగాలపల్లి మార్కెట్ లలో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మల్లంపల్లి గ్రామపంచాయితీ ఆవరణంలో ఉన్న మార్కెట్లో, జంగాలపల్లిలోని మార్కెట్లో అదనంగా నిర్మిస్తున్న షెడ్ల నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు మీద పేదవారు చిన్న చిన్న టెంట్లు వేసుకొని వ్యాపారం చెయడం వలన ట్రాఫిక్ అంతరాయం జరుగుతుందని, అమ్ముకొని వారికి ఇబ్బందులు కలగకుండా అదనంగా షెడ్స్ అవసరం ఉన్నందున నిర్మించుట జరుగుతుందని అన్నారు. వర్షపు నీరు నిలువ ఉండకుండా ఇంకుడు గుంతలు నిర్మించాలని, చుట్టూ స్టెన్చ్ కొట్టించాలని అధికారులను సూచించారు. ఎంబి రికార్డ్ ప్రకారమే బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని, నాణ్యతతో లోపం ఉంటే బిల్లులలో కోతలు విధిస్తామని అన్నారు. పనులు నిర్దిష్ట గడువులోగా జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు,ఏ పి ఓ రాజు, జే ఈ శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, పంచాయితి సెక్రటరీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# హస్తం అభివృద్ధి హోరులో కారు నాయకుల బేజారు

## – నాడు నెహ్రూ.. నేడు రేవంత్ హయాంలో పాలిటెక్నిక్ కాలేజీకి మహర్దశ

## – మీడియా సమావేశంలో ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం (ప్రజా భవన్ )లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 28కోట్ల నిధులతో హనుమకొండ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణం కొరకు జి వో అందజేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకి జిల్లా ప్రజల పక్షాన మరియు విద్యార్థుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలన్నారు. ఎందరో మహానుభావుల, మేధావులకు విద్య వేదిక హనుమకొండ పాలిటెక్నిక్ కాలేజ్, నాడు నెహ్రూ ఆధ్వర్యంలో భవన నిర్మాణం మళ్ళీ నాచేతుల మీదుగా అమలు చేసుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తరువాత ప్రభుత్వం దృష్టికి మొట్ట మొదలు తీసుకుని వెళ్లినా, ప్రజా ప్రభుత్వం గారడి ప్రభుత్వం కాదని చెప్పిన ప్రతి వాగ్దానాన్ని నిరూపిస్తుందని మరోమారు నిరూపించుకున్నాం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే పశ్చిమ నియోజకవర్గంలో ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే దిశగా వెళ్తున్నాం, నూతన భవన నిర్మాణ పనులను కూడా త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. రానున్న అతి కొద్దీ రోజుల్లో కొత్త వరంగల్ చూడబోతున్నాం, కేటీఆర్ కీ పిచ్చి పట్టి, అధికారం లేకపోయే సరికి ఆగం ఆగం అయితున్నాడు, మురికి తీసి పునర్జీవం చేద్దామని ప్రభుత్వం చూస్తుంటే ప్రజలను తప్పు ద్రవ పట్టిస్తున్న ప్రతిపక్ష పార్టీలు, 10 ఏళ్ల మీ అవినీతిలో ఏర్పాటు చేసుకున్న ఫామ్ హౌస్ లు బంగ్లాలు కూలిపోతాయని మూసి ప్రక్షాళన పునర్జీవన ప్రక్రియకు అడ్డుపడుతున్నారన్నారు. బిడ్డా ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ప్రతి అంశం పట్ల ఇకనుంచి ప్రజలే బుద్ధి చెప్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం పాటు పడుతుంటే యూట్యూబ్ ఛానెల్స్ లతో ప్రతిపక్షాలు పబ్బం గడుపుతున్నాయి, నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా.. ఇగ ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికులుగా మరీ మన ప్రభుత్వం పనితీరు, గత పాలకుల నిర్వాహకం పంప్లమెట్ల రూపంలో ప్రచారం చేయాలన్నారు.

# పెద్దకర్మకు హాజరై నివాళ్లు అర్పించిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు



మంగపేట, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా మంగపేట మండలం బాలన్నగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి యాలం శ్రీనువాస్ తండ్రి గారైన యాలం నర్సయ్య ఇటీవలే మృతి చెందగా శనివారం వారి స్వగ్రామంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలుమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు ఎగ్గడి అర్జున్ ములుగుమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోరేం సంతోష్ పాయం రమేష్ కోరం మోహన్‌రావు తిమ్మంపేట గ్రామసోషల్ మీడియాఇన్చార్జి పూజారిసతీష్‌తదితరులు పాలుగోన్నారు.

# 4వ బెటాలియన్లో గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ ముగింపు వేడుకలు



మామునూర్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): నాలుగవ బెటాలియన్ లో గత నాలుగు రోజులుగా సిబ్బందికి నిర్వహిస్తున్న క్రీడల పోటీలు నేడు ఘనంగా ముగిశాయి. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ 2024 లో భాగంగా వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, తగ్ ఆఫ్ వార్, హై జంప్, షటిల్ ,లాంగ్ జంప్ , క్యారమ్స్, చెస్, 100 మీటర్స్ ,400 మీటర్స్ పరుగు పొందాలను నిర్వహించారు. ఈ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కమాండెంట్ బి. రాంప్రకాష్ క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కమాండెంట్ మాట్లాడుతూ క్రీడాకారులు ఈ పోటీలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు అని ఇది వారిని మానసికంగా, శారీరకంగా ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు కృష్ణ ప్రసాద్, శ్రీనివాసరావు, వీరన్న, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శోభన్, రాజిరెడ్డి, రమేష్ రవి కిరణ్, సర్వర్, పురుషోత్తం రెడ్డి, వెంకటేశ్వర్లు, రాజ్ కుమార్, అశోక్, కృష్ణ ,అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అవగాహనపై హోప్ ప్రీమియర్ లీగ్

## –టోర్నమెంట్ క్రీడా పోటీలను పర్యవేక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు



ములుగు, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ములుగు డిసిసి అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచన మేరకు ఎటునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో హెూమ్ ప్రీమియర్ లీగ్ పర్యావరణ పరిరక్షణ అవగాహన పై నిర్వహించు ములుగు జిల్లా స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడా పోటీలను పర్యవేక్షించిన మండల కాంగ్రెస్ నాయకులు ఇట్టి కార్యక్రమానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న ముఖ్య అతిథులుగా విచ్చేసినారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇర్సవడ్ల వెంకన్న మరియు మండల అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ క్రీడా పోటీలను ప్రోత్సహించి క్రీడల ద్వారా కూడా భవిష్యత్తు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని, క్రీడలు మానసిక ఉల్లాసమని గెలుపోటములు సహజం ఎవరు వ్యక్తిగతంగా తీసుకోవద్దని క్రీడలతో పాటు చదువులను కూడా రాణించాలని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా,మండల, గ్రామ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి మరియు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్,అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆది నారాయణ మరియు భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు తో కలిసి పంపిణీ చేశారు. శనివారం ఇల్లందు క్రాస్ రోడ్ లోగల సింగరేణి గెస్ట్ హౌస్ లో వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గౌడ్ అన్నలకు రక్షణ కవచాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంటు రామ సహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడ్ అన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్లు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రభుత్వం గౌడ్ అన్నల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సాధించి వారికోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానిని గౌడ్ అన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ ఆ కిట్లను అందజేస్తుందన్నారు. దీనిలో భాగంగా గీత కార్మికులకు దశలవారుగా శిక్షణ ఇచ్చి, అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూరక్షక కవచం కిట్ల వల్ల కల్లు గీత కార్మికులు చెట్లపైకి వెళ్లినప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ఉంటారని, వీటిని ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, దీనిని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కల్లుగీత కార్మిక సొసైటీ పరిధిలోని చెట్లపైకి ఎక్కే గీత కార్మికులందరినీ గుర్తించి వారికి రక్షక కవచ కిట్లను అందజేస్తామని తెలిపారు. కాటమయ్య రక్షక కవచం కిట్లను అందజేసిన గీత కార్మికులు వాటిని వినియోగిస్తున్నారా లేదా చూడాలని, ఈ కిట్ల వినియోగం వల్ల కలిగే లాభాలను ఎక్సైజ్ అధికారులు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో గీత కార్మికుల రక్షణ కోసం కాటమయ్య రక్షణ కవచాలు కంపెనీ కార్యక్రమం చేపట్టడంచాలా సంతోషం కరమని అన్నారు. జిల్లా లో ని రెండు పార్లమెంట్ నియోజకవర్గలా ఖమ్మం, భద్రాచలం పరిధిలో ఈరోజు 83 మందికి కాటమయ్య రక్షణ కవచాల పంపిణీ చేపడుతున్నామన్నారు. గీత కార్మికులకు రక్షణ కోసంకోసం ప్రభుత్వం 12,000 ఖర్చు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిర, మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు వసతులు కల్పించాలి



గీసుగొండ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని రకాల వసతులు కల్పించామని, కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా గీసుకొండ మండలం ఊకల్ గ్రామంలో ది ఊకల్ రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతుల పండించిన సన్న ధాన్యానికి ప్రోత్సాహంగా క్వింటాలకు రూ 500 ల బోనస్ ను ప్రకటించడం జరిగిందన్నారు. కనీస మద్దతు ధర పొందాలంటే రైతులు తప్పనిసరిగా నాణ్యత ప్రమాణాలను పాటించాలి అన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ. 2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. సన్న రకం ధాన్యానికి రూ. 500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు. కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.

# జన్మదిన వేడుకలకు హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



ములుగు, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): మంత్రి సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ సూచన మేరకు మంత్రి సీతక్క క్యాంపు కార్యాలయం సిబ్బంది చిర్ర రాజేందర్ కుమారుడు యశ్వంత్ మొదటి జన్మదిన వేడుకలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భానోత్ రవిచందర్, మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ములుగు మాజీ ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మట్టేవాడ తిరుపతి, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి గండ్రత్ జయాకర్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అంగోత్ వంశి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అభినయ్ చారి, మంత్రి సీతక్క పిఆర్ఓ బొమ్మకంటి రమేష్ గారు,లక్కీ గారు,క్యాంపు కార్యాలయం సిబ్బంది విజయ్, సింహాద్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు రామకృష్ణ, రాజేందర్, అనిల్ లు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# సీసీ రోడ్స్ పనులను ప్రారంభించిన కాంగ్రేస్ నాయకులు

కన్నాయిగూడెం, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో ముప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్స్ పనులను కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు ప్రారంభించారు. మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో ముప్పనపల్లి గ్రామంలో సీసీ రోడ్స్ పనులు ప్రారంభం శనివారం రోజునా మంత్రివర్యులు సీతక్క ఆదేశాల మేరకు డీసీసీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని ముప్పన పల్లి గ్రామంలో 300 మీటర్స్ గల సీసీ రోడ్స్ పనులను ప్రారంభించిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ అప్సర్



పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబులతో పాటు కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కురుమూర్తి జాతర రోడ్డును బాగుచేయాలి

## చేయకుంటే ఆందోళన దిగుతం : కుతుబ్

అమరచింత, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): అమరచింత మండలం కొంకలోనిపల్లి నుంచి అల్లిపూర్ వరకు భారీ వర్షాలకు దెబ్బతిన్న కురుమూర్తి జాతర రోడ్డును తక్షణమే బాగు చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎండి కుతుబ్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకుంటే ఏఐవైఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గుంతలు పడి, నీళ్లు నిలిచి అధ్వాన్నంగా తయారైన కురుమూర్తి జాతర రోడ్డును ఏఐవైఎఫ్, స్థానిక సిపిఐ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం మాట్లాడారు. కురుమూర్తి జాతరకు కొంకలోనిపల్లి, పామిరెడ్డిపల్లి తో పాటు పలు గ్రామాల ప్రజలు కాలినడకన ఎడ్లబండ్లు, ఇతర వాహనాలపై వెళ్తారన్నారు. నవంబర్ 2వ తేదీ నుంచి 18వ తేదీ వరకు కురుమూర్తి జాతర జరగనుందని, గుంతల రోడ్డుపై ప్రయాణం ప్రమాదకరమన్నారు. రోడ్డు బాగు చేయాలని ఎమ్మెల్యే



వాకిటి శ్రీహరికి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, ఇంతవరకు బాగు చేయలేదన్నారు. వెంటనే మరమత్తుకు అధికారులను ఆదేశించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించకుంటే ఏఐవైఎఫ్, సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. నాయకులు శ్రీను, కృష్ణయ్య మల్లేష్ లింగన్న, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీల అభ్యున్నతి కృషి చేయాలి

## ఎస్సీ ఎస్టీ కమిషన్ రాష్ట్ర చైర్మన్ బక్కి వెంకటయ్య

వరంగల్ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కృషి చేయాలని రాష్ట్ర షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్ తెగల కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన కమిషన్ సభ్యులు ప్రవీణ్, లక్ష్మీనారాయణ, లీలాదేవి, రాంబాబు నాయక్, డిసిపి రవీందర్ లతో కలిసి ల్యాండ్, సర్వీస్ అట్రాసిటీ, కేసులు వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఎస్సీ ఎస్టీలకు అందుతున్న అభివృద్ధి ఫలాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి మంజూరైన నిధులు, వినియోగించి నిధులకు సంబంధించిన వివరాలను శాఖల వారీగా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించి బాధ్యులకు న్యాయం చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నమోదైన కేసుల విషయంలో త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ నియామకాలలో రోల్ ఆఫ్ రిజర్వేషన్ను కట్టుదిట్టంగా పాటించాలని అధికారులకు ఆదేశించారు. విదేశీ విద్యా పథకం గురుకుల పాఠశాలలో ఎస్సీ విద్యార్థులకు అందుతున్న భోజనం వసతి సౌకర్యాలు బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పై. ఆయన సమీక్షించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ ఎస్టీల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వివిధ శాఖల ద్వారా సంక్షేమ పథకాలు అందేలా జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకుగాను సివిల్ రైట్స్ డే నిర్వహించి ప్రజల్లో అవగాహన పెంపొందించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ కృష్ణవేణి, జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, జిల్లా ఎస్సీ , బిసి సంక్షేమ అధికారులు భాగ్యలక్ష్మి పుష్పలత సంబంధిత శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు తాసిల్దార్లు మానిటరింగ్ కమిటీ సభ్యులు, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి అరుదైన పురస్కారం

## – సామాజిక సేవ కార్యక్రమాలతో ఎమ్మెల్యేకి గౌరవ డాక్టరేట్

ఆత్మకూర్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): గత 30 సంవత్సరాలుగా రాజకీయంగా ప్రజలకు సేవలు అందిస్తూనే అనేక సామాజిక, సహాయక కార్యక్రమాలు చేపడుతూ ప్రమాదాలలో గాయపడిన వారిని తన చేతులతో తన వాహనంలో ఎక్కించుకొని మరి ఆసుపత్రులకు తీసుకువెళ్లి సొంత ఖర్చులతో వైద్యం చేయించడం ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికీ గౌరవ డాక్టరేట్ పురస్కారం లభించింది. గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వర్చ్యువల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పాండిచ్చేరి వారిచే గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని శనివారం తమిళనాడు రాష్ట్రంలోని పాండిచ్చేరిలోనీ కంబన్ కళారై ఆరాగం వేదికగా జరిగిన కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి సేవా రంగానికి సంబంధించిన గౌరవ డాక్టరేట్ను అందుకున్నారు. పాండిచ్చేరిలో జరిగిన




ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఈ సందర్భంగా మాట్లాడుతూ తన జీవిత కాలంలో చివరి అంకం వరకు ప్రజా శ్రేయస్సు కోసమే పాటుపడతానని ప్రకటించారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించి తనకు డాక్టరేట్ ను అందించిన నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరిని మక్తల్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అభినందనలు తెలిపారు.

# ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





హనుమకొండ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): హనుమకొండ వడ్డేపల్లి సమీపంలో ఇంతకు ముందు వరకు కొనసాగిన ఐనవోలు మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శనివారం పరిశీలించారు. సి.ఇ. కార్యాలయం కోసం ఈ భవనాన్ని కేటాయించేందుకు ఉన్న అవకాశాలను కలెక్టర్ పరిశీలించారు. కార్యాలయం గురించిన వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీ డిప్యూటీ సీఈవో రవి, పంచాయతీరాజ్ ఇన్చార్జి ఎస్ఈ శంకరయ్య, ఐనవోలు ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంతపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలి

## పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): సంత విషయంపై బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలు మానుకోవాలని పెబ్బేరు సంత విషయంపై మీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మహానుభావుడు బినామీ నీలం గౌడ్ వల్లే పెబ్బేరు ప్రజలు నష్టపోయారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు పెబ్బేరు ప్రెస్ క్లబ్ లో శనివారం నిర్వహించిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నో కబ్జాలు ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టి ఎంతోమందిని వేధించిన విషయం నియోజకవర్గ ప్రజలకు అందరికీ తెలిసిన విషయమే. గత కెసిఆర్ ప్రస్తుతంలో వ్యవసాయ శాఖ మంత్రిగా పనిచేస్తున్న నిరంజన్ రెడ్డి పెబ్బేరులో అక్రమంగా సంత భూములను ఆక్రమించుకున్నారనే ఆరోపణలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా మున్సిపల్ పాలకవర్గం చూస్తూ ఊరుకున్నారే తప్ప పాలకవర్గ సభ్యులు నోరు మెదపకపోవడం ఎంత వరకు సమంజసమో చెప్పాలని పెబ్బేరు పట్టణ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు విమర్శించారు. మాజీ మంత్రి బినామీ నీలం గౌడ్ నీకు పెబ్బేరుతో ఏం పని,మా పెబ్బేరు కు ఒక శనిల దాపరించినావ్ ఎందుకు నీకు సంత మీద కన్ను పడింది. ఎందుకు కుట్రలు పన్నుతున్నావు అని అన్నారు. మా ఎమ్మెల్యే మెగా రెడ్డి పై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఆయన ఖండించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కరపత్రాలను ముద్రించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. మీ మాజీ మంత్రి సింగిరెడ్డి వల్లే పెబ్బేరు ప్రజలు నష్టపోయారు. బీఆర్ఎస్ నాయకులు కూలి పిల్లలను పెట్టుకొని కరపత్రాలు పంచుతున్నారని అట్టి కరపత్రాలో ఎలాంటి వాస్తవం లేదని ఇలాంటి బురదజల్లే ప్రయత్నాలు చేస్తే ముున్ముందు ప్రజలే




బుద్ధి చెప్తారని ఆయన అన్నారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవాడ రెడ్డి మాట్లాడుతూ పెబ్బేరు పట్టణ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకే బీఆర్ఎస్ నాయకులు ఈ కరపత్రాలు పంపిణీ చేశారని టిఆర్ఎస్ నాయకుల అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని కచ్చితంగా పెబ్బేరు పట్టణ ప్రజలకు న్యాయం జరుగుతుందని, సంత స్థలాన్ని సంతకే తీసుకువచ్చే విధంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి కృషి చేస్తారని ఆయన అన్నారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న మేము మా సలహాలు ఎప్పుడు తీసుకోలేదు. ఇప్పుడు మీ బీఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షంలో ఉంది ప్రతిపక్షంలో ఉన్న మీరు మీ సలహాలు సూచనలు కూడా ఇస్తే మేము తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. పెబ్బేరు సంతను కాపాడుకోవడానికి అందరం కలిసి మెలిసి పనిచేద్దామని ఆయన అన్నారు. ఈ కరపత్రాల విషయంలో మున్సిపల్ పాలగవర్గ సభ్యుల పాత్ర ఉందని మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడు అన్నారు.ఒకవేళ వారి పాత్ర లేకపోతే ఎందుకు స్పందించడం లేదని ఆయన విమర్శించారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి మాజీ డైరెక్టర్ రాములు సత్యనారాయణ, ఎండి.షకీల్ తదితరులు పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు సజావుగా జరగాలి

## – రామలింగ జిన్నింగ్ మిల్ ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

జనగామ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం నెల్లుట్లలోని శ్రీ రామలింగ జిన్నింగ్ మిల్లును సందర్శించి అక్కడ జరుగుతున్న పత్తి కొనుగోలు ప్రకీయని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పరిశీలించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి రైతులకు ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోళ్లు జరగాలన్నారు. పత్తి కొనుగోలు కి సంబందించి పత్తి మిల్లుల్లో చేసిన ఏర్పాట్లను, తీసుకుంటున్న జాగ్రత్త చర్యల గురించి సీసీఐ , మార్కెటింగ్ శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పత్తి మిల్లులలో ఎప్పటికప్పుడు తూకం యంత్రాల పని తీరును పరిశీలించుకోవాలని, అగ్ని ప్రమాదాలు జరుగకుండా అధికారులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్, రవాణా అధికారులు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిన్నింగు మిల్లుల వద్దహా తగు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. పత్తి కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు తాగునీరు,నీడ వంటి సదుపాయాలు కల్పించాలని సూచించారు. రైతులు తమ ఆధార్ నెంబర్ను ఎన్రోల్ చేసుకొని పత్తి విక్రయాలు చేసుకోవలన్నారు.




రూ. 7,521గా ప్రభుత్వం గిట్టుబాటు ధరను ప్రకటించిందని బ్యాంకు ఖాతాను ఆధార్ నెంబర్తో లింక్ చేసుకోవాలని దళారులని నమ్మి మోసపోవద్దని సీసీఐ కేంద్రాల్లో పత్తి విక్రయాలు చేసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు రైతుల ఆధార్ ప్రామాణికమని, రైతులందరు తమ బ్యాంకు ఖాతాలను ఆధార్ తో అనుసంధానం చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పత్తి తేమ, నిబంధన ల పైన అధికారులు విస్తృత ప్రచారం చేయాలన్నారు.

# స్వయంభూగా వెలసిన విష్ణుమూర్తి లక్ష్మీదేవి

## లక్ష్మీపురంలో వెలసిన విష్ణుమూర్తి లక్ష్మీదేవి రాతిశీల పై రెండువైపులా దేవతామూర్తులు

గరిడేపల్లి, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం లక్ష్మీపురం లక్ష్మీపురం గ్రామాల పరిసరాల్లో ఉన్న గుట్టల ప్రాంతాల్లో రోజురోజుకు దేవతామూర్తులు వెలుస్తున్నారు. మొదటగా మార్చి 8వ తారీకు నల్లగుట్టపై పుట్టలో శివలింగ రూపంలో మల్లికార్జున స్వామి వెలసినాడు. నాటి నుండి నేటి వరకు నల్లగుట్ట పై ఉన్న మల్లికార్జున స్వామికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇదే క్రమంలో నల్లగుట్టపై పరిసరాలను శుభ్రం చేస్తుండగా మే 26వ తారీఖున మరలా ఒక రాతిశెలపై భ్రమరాంబికా దేవి రూపంలో అమ్మవారు దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ గుట్టలపై ఇంకా దేవతామూర్తులు ఉన్నట్టుగా భక్తులు అధిక నమ్మకంతో ప్రత్యేక పూజలు నానాటికి పెరిగిపోయాయి. ఇదే నల్లగుట్టపై పార్వతీ దేవి అమ్మవారి రూపం ఉన్నట్లుగా సర్వారం గ్రామానికి చెందిన పిట్టల త్రివేణి చెప్పడంతో ఆ పరిసరాలను వెతకగా పార్వతి దేవి అమ్మవారి రూపం కనిపించింది. మరలా కోసగుట్టపై విష్ణుమూర్తి, లక్ష్మీదేవి అమ్మవారు వెలసినట్లుగా లక్ష్మీపురం గ్రామ నివాని కుసుమ పరమేశ్వర్ రెడ్డికి కలలో కనిపించడంతో గ్రామస్తులంతా కలిసి కోసగుట్ట పరిసరాల్లో ఉన్న పుట్టలో నీరు పోస్తు దానిని తవ్వగా ఒకే రాతిశిలపై ఒకవైపు శేష వాహనంపై విష్ణుమూర్తి పవళిస్తూ ఉన్నట్లుగా అతని పాదాల వద్ద లక్ష్మీదేవి కూర్చున్నట్లుగా మరొక వైపు కమలం పుష్పం పై ఆసీనురాలై భక్తులకు దర్శనమిస్తున్నట్లుగా కనిపించడం



జరిగింది. విష్ణుమూర్తి లక్ష్మీదేవి వెలసిన విషయం తెలిసి గరిడేపల్లి, నేరేడుచర్ల, హుజూర్నగర్ మండలాల నుండి భక్తులు అధిక సంఖ్యలో దర్శనం కోసం పాల్గొంటున్నారు.

# సమావేశమైన జిల్లా స్థాయి దిశా కమిటీ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ కమిటీ) సమావేశం భద్రాద్రి కొత్తగూడెం ఐ టి ఓ సి కార్యాలయం మీటింగ్ హాల్ లో నిర్వహించిన సమావేశంలో (దిశా) చైర్మన్ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మరియు (దిశా వైస్ చైర్మన్) మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీ. జితేష్ వి. పాటిల్ , అయితే డిఏపిఓ రాహుల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, పాయం వెంకటేశ్వర్లు, మాలోత్ రాందాస్, జారే ఆది




నారాయణ, దిశ కమిటీ సభ్యులు మరియు జిల్లా అధికారులు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని అభివృద్ధి పథకాల పై అధికారులతో సమీక్ష జరుపుతున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహేందర్ పుట్టినరోజు వేడుకలు



దేవరకద్ర, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా మదనాపురం మండలం కేంద్రంలో బీసీ పొలిటికల్ జేఏసీ మహేందర్ నాయుడు జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో వేడుకల్లో హాజరయ్యారు. అనంతరం, కేక్ కట్ చేయించి శాలువాలు కప్పి, బొకేలు, జ్ఞాపికలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, వడ్డే కృష్ణ,మహాదేవన్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ విజయ్, శ్రీధర్ రెడ్డి, తోకల రవి, వడ్డే బాలస్వామి, మన్నెంకొండ, రవీందర్ రెడ్డి, మనీ వర్ధన్ రెడ్డి, రాములు, కుర్మన్న, సత్యనారాయణ, మహేందర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో నేడు హిందువాహిని నిరసన ర్యాలీ

వనపర్తి జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిలో అమ్మవారి విగ్రహం ధ్వంసం చేసిన వారి పై చర్య తీస్కోవాలనీ, నిరసన చేసిన హిందువుల పై జరిగిన లాటి ఛార్జికి నిరసనగా వనపర్తిలో పెద్ద ఎత్తునా ధర్నా చేయటానికై అందరు హిందూ సంస్థ లు మరియు హిందువులు పెద్ద ఎత్తున వనపర్తి రాజీవచౌక్ దగ్గర ఆదివారం ఉదయం 10 గంటలకు పాల్గొనాలని వనపర్తి హిందూవాహిని వనపర్తి శాఖా అధ్యక్షుడు నంద యాదవ్ తెలిపారు.

# నేడు దేశాయి సరళాదేవి లక్ష్మారెడ్డి విగ్రహం ఆవిష్కరణ

**– కబడ్డీ క్రీడా ప్రాంగణం ప్రారంభించనున్న హైకోర్టు సీనియర్ అడ్వకేట్**



ఆత్మకూర్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం మూలమల్ల గ్రామానికి చెందిన క్రీస్తుశేషులు దేశాయి సరళాదేవి లక్ష్మారెడ్డి స్మార్థార్థం సందర్భంగా ఈనెల 20వ తేదీ ఆదివారం రోజు గ్రామంలోని దేశాయి సరళాదేవి లక్ష్మారెడ్డి క్రీడా ప్రాంగణంలో విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం మరియు నూతన కబడి క్రీడా ప్రాంగణం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైకోర్టు సీనియర్ అడ్వకేట్ దేశాయి ప్రకాష్ రెడ్డి హాజరు కానున్నట్లు నిర్వాహకులు దేశాయి పద్మజా వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ప్రముఖులు, ప్రజాప్రతినిధులు పెద్దలు ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : కృష్ణవేణి



వనపర్తి జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు కేతూరి కృష్ణవేణి డిమాండ్ చేశారు. శనివారం వనపర్తి ఆఫీసులో జరిగిన సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పదవి చేపట్టి 11 నెలలు గడిచిన మహిళలకు రూ. 2500 హామీ అమలు చేయలేదన్నారు. లబ్ధిదారు రూ. 500 చెల్లించండి గ్యాస్ సిలిండర్ పొందే సౌకర్యం కలిగించాలన్నారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కలిగించినా సీట్లు ఉండటం లేదన్నారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా అదనంగా బస్సులు నడపాలన్నారు. పావలా వడ్డీకే మహిళలకు రుణాలు ఇవ్వాలన్నారు. ఆడపిల్లలపై అత్యాచారాలు దాడులు కొనసాగుతూనే ఉన్నాయని అరికట్టాలన్నారు. హత్యలు, అత్యాచారాలు, దాడుల పై కేసులు నమోదు చేస్తున్న శిక్షలు పడటం లేదన్నారు. మహిళ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. వితంతువులు దరఖాస్తు చేసుకొని మూడేళ్లు అవుతున్న ఆసరా పింఛన్లు ఇవ్వటం లేదన్నారు.స్థానిక సంస్థల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే చట్టం తెచ్చినా అమలు చేయడం లేదన్నారు. మహిళలు ఆడపిల్లలు ఇంటా బయట వివక్షకు గురవుతున్నారని ప్రతి గ్రామంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మహిళలకు ఎవరికి అన్యాయం జరిగిన సంఘటితంగా పోరాడాలని, అందుకు మహిళా సంఘాలను బలోపేతం చేసుకోవాలన్నారు. మహిళా సమాఖ్య ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు పి కళావతమ్మ, పట్టణ కమిటీ అధ్యక్షురాలు జయమ్మ, కో కన్వీనర్లు శిరీష, భూమిక తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం: సిపిఐ



ఆత్మకూర్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిపిఐ వనపర్తి జిల్లా కార్యదర్శి కే విజయ రాములు ఆరోపించారు. శనివారం అమరచింత మండల కేంద్రంలో జరిగిన సిపిఐ మండల కమిటీ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయరాములు మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు అడ్డగోలుగా హామీలు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి తొమ్మిది నెలలు దాటిపోయిన ఇప్పటికి హామీల అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. మహిళలకు రూ,2500, పెన్షన్ 4000, 500 కే గ్యాస్ సిలిండర్, రెండు లక్షల రుణమాఫీ, మరెన్నో హామీలు ఇచ్చి హామీలు నెరవేర్చాలని ప్రజలు అడుగుతుంటే గత ప్రభుత్వం చేసిన అప్పులు తీరుస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరంకుశ పాలనను కాదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని గుర్తుపెట్టుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి సాకులు వెతకడం సరికాదని ఇతవు పలికారు. ప్రభుత్వం మెడలు వంచైనా ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా సిపిఐ పోరాటం నిర్వహిస్తుందని ఆయన సందర్భంగా అన్నారు.వెంటనే హామీలపై దృష్టి పెట్టి ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రేవంత్ ప్రభుత్వం కృషి చేయాలని లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో హామీల అమలు కోసం ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చ. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహం పట్టణ కార్యదర్శి భాస్కర్ రవీందర్ గీతమ్మ శ్యామ్ సుందర్ కుతుబ్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.


# సైబర్ నేరాలు, బాల్యవివాహాలపై విద్యార్థులకు అవగాహన

**ఎస్సై కురుమయ్య**



నర్వ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): మక్తల్ నియోజకవర్గం నర్వ మండల పరిధిలోని పాతేర్చెడ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, బాల్య వివాహాలపై స్థానిక ఎస్సై కురుమయ్య విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ సైబర్ నేరగాల పట్ల నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సెల్ ఫోన్ వల్ల కలిగే అనర్థాల గురించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఏలాంటి ఇబ్బంది ఎదురైనా 100కు ఫోన్ చేయాలన్నారు. సైబర్ నేరాల పట్ల టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించినా సంబంధిత వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండకుండా బాల్య వివాహాలు జరిపిన, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు. విద్యార్థులు బాల్య వివాహాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తప్పిదాలు జరగవని పేర్కొన్నారు. మరియు ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని తమ వ్యక్తిగత విషయాలను వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది. కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువు పోతుందని భయపడకుండా షీ టీమ్ ని లేదా 100 ని సంప్రదించాలని. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య, పోలీస్ సిబ్బంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎంపీ పోరిక బలరాం నాయక్



మహబూబాబాద్, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): శనివారం మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యువజన కాంగ్రెస్ నాయకులు బానోత్ సిద్దు – సంధిప్తిల కనిష్ఠ పుత్రిక అభిజ్ఞ శృతిష కు చెవులు కుట్టుట వేడుకల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. వారితో పాటు సీనియర్ నాయకులు వెంకట్ నాయక్, రామచంద్ర,యువజన కాంగ్రెస్ వంశి నాయక్, రియాజ్ అన్సారి, ఇస్లావత్ రమేష్, పిట్టల నవీన్, విక్రమ్, ఫరూక్, ఇంతియాజ్ , హస్సెన్, సత్యమనోహరమ్మ, విజయ తదితరులు ఉన్నారు.

# కేయూ నూతన వీసీని కలిసిన పీహెచ్డ్ అభ్యర్థులు



హనుమకొండ కేయు, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): కాకతీయ యూనివర్సిటీ నూతన వైస్ ఛాన్సలరు కేయూ పీహెచ్డ్ అభ్యర్థులు కలిసి సన్మానించారు. కాకతీయ యూనివర్సిటీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీహెచ్డ్ అభ్యర్థులకు న్యాయం చేయాలని నూతన వీసీని అభ్యర్థులు కోరారు. అభ్యర్థులు మంద నరేశ్, మాలవత్ తిరుపతి, సోరుపాక అనిల్ కుమార్, సంగీ శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# లింగాల సుభాష్ రెడ్డి మృతి పట్ల నాయిని సంతాపం

హనుమకొండ, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకులు లింగాల సుభాష్ రెడ్డి అకాల మరణం పట్ల వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ ఆయన కుటుంబానికి ప్రఘాడ సానుభూతి తెలిపారు.

# ఎన్వైకే- మై భారత్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలపై అవగాహన

హనుమకొండ జిల్లా, అక్టోబర్ 19 (తీన్మార్ న్యూస్): మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజం యొక్క లక్ష్యాన్ని సాదించడనికి చర్య మరియు సహకారాన్ని బలోపేతం చేసే కార్యక్రమంను పురస్కరించుకొని నెహ్రూ యువ కేంద్ర వరంగల్ జిల్లా వారి అధ్యర్యంలో హన్మకొండ జిల్లాలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ ఆధ్వర్యంలో డీఎస్పీ నార్కోటిక్స్ కె.సైదులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ మరియు రవీందర్, డీఎంఅండ్ హెచ్ఓ కె లలిత దేవి, సైక్యాట్రిస్ట్ డా. ప్రహసిత్, ప్రాజెక్టు అధికారి డా.అహ్మద్ ఎన్జీవో హెల్పింగ్ హాండ్స్ రాము, కలశాల ప్రిన్సిపల్ రాజా రెడ్డి, ఎన్ ఎస్ ఎస్ పివో డా.వినోద్ రావులు కార్యక్రమములో పాల్గొని మొదటగా వివేకానందుని ఫోటో కి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన వెలిగించి కార్య క్రమాన్ని ప్రారంభించారు యువత కి మాదక ద్రవ్యాలకి బానిస కాకుండా ఉండడానికి సూచనలు చేశారు. మరియు పిపిటి ప్రెజెంటేషన్ తో యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే యువత మరియు విద్యార్థుల జీవితంలో ఏ లాంటి అనర్థాలు జరుగుతాయో నార్కోటిక్స్ డిఎస్పీ అధికారి వివరించడం జరిగింది అదేవిధంగా తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత నీ అధికారులు కోరారు మరియు కార్యక్రమం లో పాలుగొన్న యువతతో అధికారులు ప్రతిజ్ఞ చేపించి కార్యక్రమాన్ని ముగించారు.

# దీవాళి ఆఫర్లతో ఈ కామర్స్ సంస్థలు

ముంబై: ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్కార్ట్.. దివాళి సందర్భంగా మరో ఫెస్టివల్ సెల్ ను తీసుకొచ్చేసింది. ఫ్లిప్కార్ట్ దివాళి సేల్ 2024 పేరుతో ఈ సేల్ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ సెల్లో డిస్కౌంట్ తో పాటు బ్యాంక్ ఆఫర్స్ సైతం లభిస్తున్నాయని తెలిపిన ఫ్లిప్కార్ట్.. అందుబాటు ధరల్లోనే ఎలక్ట్రానిక్స్, గాడ్జెట్స్ అందిస్తామని చెప్పుకొచ్చింది.ఫ్లిప్కార్ట్ బిగ్ దివాలి సేల్ 2024 అక్టోబర్ 20 నుంచి ప్రారంభం కానుంది. ఫ్లిప్కార్ట్ ప్లస్ మెంబర్స్ కు ఈ సెల్ అక్టోబర్ 20 నుంచి ప్రారంభం కాగా.. మిగిలిన వినియోగదారులకు అక్టోబర్ 21 నుంచి అందుబాటులోకి రానున్నట్టు తెలుస్తోంది.ఈ సేల్ లో భాగంగా ఎస్బిఐ క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ ద్వారా లావాదేవీలు చేసే కస్టమర్స్ కు 10% తగ్గింపు లభిస్తుంది. ఇక నో కాస్ట్ ఈఎంఐ సదుపాయం సైతం అందుబాటులో ఉంటుందని ఫ్లిప్కార్ట్ తెలిపింది. ఎక్స్చేంజ్ ఆఫర్స్ అయితే ఉంటుందని స్మార్ట్ ఫోన్స్ ఎక్స్చేంజ్ చేసే అవకాశం ఉందని తెలిపిన ఫ్లిప్కార్ట్..యాక్సిస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ ద్వారా లావాదేవీలు జరిగితే ఐదు శాతం క్యాష్ బ్యాక్ పొందవచ్చు అని వివరించింది.ఫ్లిప్కార్ట్ దివాళి సెల్లో స్మార్ట్ ఫోన్స్, ఎలక్ట్రానిక్స్, స్మార్ట్ టీవీస్, లాప్టాప్స్, వాషింగ్ మిషన్స్, హెయిర్ కండిషనర్స్ పై భారీ డిస్కౌంట్లు అందిస్తామని..ఫ్యాషన్ ఉత్పత్తులపై సైతం తగ్గింపు ధర ఉంటుందని తెలిపింది.ఇక దసరా సెల్లో అమెజాన్, ఫ్లిప్కార్ట్ సంస్థలు సేల్ ను ప్రారంభించగా.. ఇందులో స్మార్ట్ ఫోన్స్ అధిక స్థాయిలో అమ్ముడైపోయాయి. టాప్ బ్రాండ్ స్మార్ట్ ఫోన్స్ తో పాటు గ్యాడ్జెట్స్ కు సైతం భారీ డిమాండ్ కనిపించింది. దీంతో ఫ్లిప్కార్ట్ ఈ సెల్లో ఆపిల్, సాంసంగ్, వివో,మోటోరోలా సహా ప్రముఖ స్మార్ట్ ఫోన్ కంపెనీ ఫోన్స్ పై భారీ డిస్కౌంట్ అందిస్తుంది. ఆపిల్ కంపెనీ ప్రొడక్ట్స్ పై సైతం డిస్కౌంట్ అందిస్తామని తెలిపిన ఫ్లిప్కార్ట్.. ఐఫోన్ 15, మ్యాక్ బుక్, ఓ2 ఐపాడ్ పై తగ్గింపు ఉంటుందని చెప్పుకు వచ్చింది. సౌండ్ బార్స్ సైతం తక్కువ ధరకే లభిస్తాయని.. సోనీ, షావోమీ, సాంసంగ్ వంటి బ్రాండెడ్ స్మార్ట్ టీవీలపై భారీ డిస్కౌంట్ లభిస్తుందని తెలిపింది.ఇక సెప్టెంబర్ 27న ప్రారంభమైన ఫ్లిప్కార్ట్ బిగ్ బిలియన్ డేస్ సేల్ తర్వాత ఈ సంస్థ బిగ్ షాపింగ్ ఉత్సవ్ పేరుతో మరో సేల్ నిర్వహించింది.

# ఏ.టి.సి కోర్సుల పై విస్తృత ప్రచారం కల్పించాలి

**– ఒక్కో ఏటిసి కేంద్రంలో 6 కోర్సులలో 172 సీట్లు**

**– జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి: జిల్లాలో ఐటిఐ కేంద్రాల లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాలపై విస్తృత ప్రచారం కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో ప్రవేశాల పై పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ×జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హైదరాబాదులో ఒకేసారి 65 ఏటిసి కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారని అన్నారు. మొదటి దశలో 25 ఏటీసీ కేంద్రాలలో ప్రభుత్వం అడ్మిషన్స్ ప్రారంభిస్తుందని, దీనికి కేంద్ర ప్రభుత్వం నుంచి అవసరమైన అనుమతులు వచ్చాయని అన్నారు. మన జిల్లాలో ఉన్న ఐటిఐ రామగుండం, ఐటిఐ పెద్దపల్లిలో 2 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ మంజూరు కావడం జరిగిందని అన్నారు. మన జిల్లాలో ఉన్న 2 ఏ.టి.సి కేంద్రాలు మొదటి దశలో ఎంపిక కావడం జరిగిందని , ఒక్కో చోట 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించ డం జరిగిందని అన్నారు. జిల్లాలోని ఏ.టి.సి లలో అడ్మిషన్స్ కు ఈ నెల 30 వరకు ఉందని తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ కోర్సులు పొందేందుకు అర్హులని అన్నారు. ఈ కోర్సులతో మల్టి నేషనల్ కంపెనీలలో తప్పనిసరిగా ఉద్యోగం లభిస్తుందని అన్నారు. మన జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యాను ఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ ఑ డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీసీ యూజింగ్ అడ్వాన్స్ టూల్ కోర్సులలో 40 సీట్లు ఉన్నాయని, రెండు సంవత్సరాల కాల పరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చ్యుయల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో 24 సీట్లు ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం మార్కెట్ డిమాండ్ ప్రకారం టాటా కన్సల్టిస్ వారితో సమన్వయం చేసుకొని ఈ కోర్సులను డిజైన్ చేశామని అన్నారు. ఐటీఐ పెద్దపల్లి లోని ఏటిసి కేంద్రంలో 172 సీట్లకు 110 పైగా సీట్లు ఇప్పటి వరకు భర్తీ జరిగాయని, రామగుండం ఏటీసీ కేంద్రంలో 35 సీట్లు మాత్రమే నిండాయని, జిల్లాలో ఉన్న యువత యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కొని కోర్సులలో జాయిన్ కావాలని కలెక్టర్ కోరారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం తిబితి.బివశ్రీజీనిణజీనిజీ.ఙనీల.తిని ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రం, టిసి, ఆధార్ కార్డ్) పెద్దపల్లి ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని కోరారు. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లలో విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ కోరారు. అభ్యర్థులు ఎక్కడైనా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. అడ్వాన్స్ టెక్నాలజీ కేంద్రంలో ప్రవేశాలకు కనీస వయసు 14 సంవత్సరా లు మాత్రమేనని అన్నారు.ఏ.టి.సి కేంద్రం భవనాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, కోర్సులకు సంబంధించి అవసరమైన పరికరాల సైతం జిల్లాకు చేరుకున్నాయని అన్నారు. సెలవు దినాలలో కూడా అడ్మిషన్స్ స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల ద్వారా యువతకు ఉపాధి

జయశంకర్ భూపాలపల్లి: యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాలు ద్వారా శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఉపాధి కల్పన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ తెలిపారు. హైదరాబాదు నుండి ఉపాధి కల్పన శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్యతో కలిసి అడ్వాన్స్ ట్రైనింగ్ కేంద్రాల్లో అడ్మిషన్స్ ప్రక్రియ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు ఏటీసీ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు ఉపాధి ఉన్న కోర్సులను అధ్యయనం చేసి అడ్వాన్స్ కోర్సులను ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈ నెల 31వ తేది వరకు అడ్మిషన్లు కు గడువు పెంచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ అధునాతన శిక్షణా కేంద్రాల్లో అడ్మిషన్లు ప్రక్రియ పర్యవేక్షణకు డిపిఓ, డిఆర్డిఓలను ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. భూపాలపల్లిలో నిర్మిస్తున్న ఆధునిక శిక్షణా కేంద్రం నిర్మాణ బేస్ మెంట్ స్థాయిలో ఉన్నదని తెలిపారు. కాటారంలో కేటాయించిన భూమి అనువుగా లేదని, అందువల్ల నిర్మాణ వ్యయం పెరిగే అవకాశం ఉన్నందున పనులు జరగడం లేదని ప్రత్యామ్నాయ భూమి కేటాయింపుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం డిసెంబర్ 31వ తేది వరకు నిర్మాణ పనులు పూర్తి చేయాలని ఆదేశించిందని, పనులు వేగవంతం చేయాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పారిశ్రామిక ప్రాంతమైన ఈ జిల్లాకు అధునాతన శిక్షణ కేంద్రాల ద్వారా యువతకు శిక్షణా కార్యక్రమాలు అత్యంత ముఖ్యమని తెలిపారు. యువతకు వృత్తిపరమైన అవకాశాలు పెరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో బహుళ సంస్థల్లో ఉపాధి కల్పనకు ప్రభుత్వం అధునాతన శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ శిక్షణ కేంద్రాలు వృత్తి శిక్షణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశ్రమ అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించబడ్డాయని 10వ తరగతి ఆపై విద్యార్హతలు ఉన్న విద్యార్థులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో నిర్వహించబడే శిక్షణ కార్యక్రమాలు విద్యార్థులకు ప్రాథమిక ఆవశ్యకతల నుంచి ప్రారంభించి ప్రొఫెషనల్ స్థాయికి చేరేవిధంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేయుటకు చివరి తేదీ ఈ నెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, ఆర్టిసన్ యుసింగ్ అడ్వాన్స్ టూల్స్, బేసిక్ డిసైనర్ అండ్ వర్చ్యువల్ వెరిఫైర్ (మెకానికల్), అడ్వాన్స్ సిఎన్సి మేషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్ వంటి ఆరు అధునాతన కోర్సులకు అడ్మిషన్లు జరుగుతున్నట్లు తెలిపారు. ఆన్లైన్లో దరఖాస్తు చేయాలని విద్యార్థులకు సూచించారు. ఇతర వివరాలకు మొబైల్ నెంబర్ 8985100563 నంబర్ కు కాల్ చేసి కానీ సమగ్ర సమాచారం తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్ జామ్ నాయక్ పాల్గొన్నారు

# ఫుట్ పాత్ లపై హైడ్రా గురి...

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరం?లో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు ట్రాఫిక్ విభాగంతో కలిసి పని చేయాలని నిర్ణయించింది హైడ్రా. ట్రాఫిక్ సమస్యకు ఫుట్‌పాత్‌ల ఆక్రమణ కూడా ఓ కారణంగా భావిస్తున్న హైడ్రా.. ప్లాన్ ఆఫ్ యాక్షన్ సిద్ధం చేసింది. త్వరలోనే ఆపరేషన్ ఫుట్ పాత్‌ను స్టార్ట్ చేయనుంది. ఈ మేరకు హైడ్రా కమిషనర్ రంగనాథ్, ట్రాఫిక్ కమిషనర్ విశ్వప్రసాద్ సమావేశమయ్యారు. ట్రాఫిక్ సమస్య సహా ఫుట్‌పాత్ ఆక్రమణలపై చర్చించారు. ఎక్కడెక్కడ ఫుట్‌పాత్‌లు ఆక్రమణలకు గురయ్యాయో గుర్తించి, ఆక్రమణదారులకు నోటీసులు ఇవ్వనున్నారు. ఆ తర్వాత బుల్‌డోజర్లతో వెళ్లి కూల్చేయనున్నారు. కేవలం ఫుట్‌పాత్‌పై ఆక్రమణలే కాదు.. ఆ ప్లేస్‌లో ప్రభుత్వానికి చెందిన ఎలాంటి షాపులున్నా, ఏమాత్రం ఆలోచించకుండా కూల్చేయనున్నారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణల తొలగింపుతో పాటు డీఆర్ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ ఇప్పించాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది. హైడ్రాకు చెందిన డీఆర్ఎఫ్ బృందాలకు ట్రాఫిక్ నియంత్రణపై శిక్షణ ఇప్పించాలని నిర్ణయం తీసుకున్నారు. భారీ వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు లేని సమయంలో ట్రాఫిక్ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులతో కలసి హైడ్రా డీఆర్ఎఫ్ బృందం కలిసి పని చేసేలా ఏర్పాట్లు చేయాలని వారు సమావేశంలో చర్చించారు. రెండు విభాగాలు కలసి పని చేయాలని, ముఖ్యమైన సమయాల్లో హైడ్రా డీఆర్ ఎఫ్ సిబ్బంది కూడా రంగంలోకి దించి ట్రాఫిక్‌ను క్లియర్ చేసే విధంగా తీసుకోవాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్షం పడినప్పుడు వరద నీరు (వాటర్ లాగింగ్) చేరే ప్రాంతాల్లో తక్షణ చర్యలు చేపట్టి నీటిని తొలగించేందుకు డీఆర్ఎఫ్ బృందాలతో ట్రాఫిక్ పోలీసులు కలిసి పని చేస్తాయని అధికారులు తెలిపారు. వెంటనే నీరు తొలిగించేలా హార్స్ పవర్ ఎక్కువ ఉన్న మోటర్ల వినియోగంచనున్నట్లు వెల్లడించారు. ఆ నీటిని ఎక్కడకు తోడాలనేదానిపై చర్చ జరిగినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దృష్టి పెట్టినట్లు, వరద కాలువలు, పైపుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం, కొత్త లైన్లను వేసి వరదకు శాశ్వత పరిష్కారం చూపడం వంటివి చేస్తామని వారు తెలిపారు. వర్షం పడినప్పుడు వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని డిసైడ్ అయ్యారు. తక్షణమే నీరు తొలిగించేలా హైపవర్ మోటర్లను వినియోగించాలని నిర్ణయించారు. హైడ్రా, ట్రాఫిక్ విభాగం కలిసి వరద కాలువలు, పైపుల్లో పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించడం, కొత్త లైన్లను వేసి వరదకు శాశ్వత పరిష్కారం చూపనున్నారు. అలాగే జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ విభాగాలతో కలిసి నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడటమే కాదు.. నగర ప్రజలు సాఫీగా నడచుకుని వెళ్లే విధంగా ఫుట్‌పాత్‌లను రూపొందించాలని నిర్ణయించింది హైడ్రా. అలాగే కూలడానికి సిద్ధంగా ఉన్న చెట్లు, కొమ్మలను తొలగించాలని డిసైడైంది. మొత్తంగా.. పలు విభాగాలు, ప్రజల భాగస్వామ్యంతో భాగ్యనగరాన్ని ట్రాఫిక్ ఫ్రీ సిటీగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది హైడ్రా.

# ప్రభుత్వ ఉద్యోగం వచ్చినా చేరడం లేదు..

హైదరాబాద్: సర్కార్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సిటీకి వచ్చి మరీ కష్టపడుతుంటారు. ఏళ్లుగా ఖర్చులు చేస్తూ.. నిద్రాహారాలు మాని కష్టపడి చదువుతారు. అయితే.. ప్రభుత్వ కొలువు దక్కినా కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు అభ్యర్థులు అంతగా ఆసక్తి చూపడం లేదు. దేశంలో ప్రభుత్వ ఉద్యోగం కోసం లక్షలాది యువత ఎదురుచూస్తూనే ఉంది. డిమాండుకు అనుగుణంగా ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించకపోవడంతో నానాటికీ నిరుద్యోగం పెరుగుతూనే ఉంది. అయితే.. ఇక్కడ మాత్రం వింత పరిస్థితి కనిపించింది. ప్రభుత్వ ఉద్యోగం వచ్చినప్పటికీ జాయిన్ కాకుండా కొంత మందిదూరంగా ఉండిపోయారు. అది అక్కడో ఇక్కడో కాదు.. తెలంగాణ రాష్ట్రంలోనే కనిపించిన పరిస్థితి. ఉద్యోగానికి ఎంపికై కూడా పదుల సంఖ్యలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు రాకపోవడంపై ఆశ్చర్యం నెలకొంది. సర్కార్ ఉద్యోగం కోసం గ్రామీణ ప్రాంత అభ్యర్థులు సిటీకి వచ్చి మరీ కష్టపడుతుంటారు. ఏళ్లుగా ఖర్చులు చేస్తూ.. నిద్రాహారాలు మాని కష్టపడి చదువుతారు. అయితే.. ప్రభుత్వ కొలువు దక్కినా కొందరు గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగం చేసేందుకు అభ్యర్థులు అంత గా ఆసక్తి చూపడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో చేయడం ఇష్టం లేక నో.. ఆ కొలువులు లేకనో కానీ నియామక పత్రాలు అందుకున్న చాలా మంది ఇప్పటికీ జాయిన్ కాకపోవడం ఆందోళన కలిగించే అంశం. టీజీపీఎస్సీ ద్వారా రాష్ట్ర నీటి పారుదల శాఖలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఏఈఈ)ల భర్తీ కోసం నోటిఫికేషన్ ఇచ్చారు. అందులో భాగంగా మొత్తంగా 687 మంది ఎంపికయ్యారు. 674 మంది మాత్రమే సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరయ్యారు. వారంతా నియామకపత్రాలు అందుకున్నారు. మిగిలిన 13 మంది మాత్రం సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు హాజరవ్వలేదు. నియామకపత్రాలు అందుకున్న వారు ఈనెల 25 నాటికి పోస్టింగ్ వచ్చిన చోట రిపోర్టింగ్ చేయాల్సి ఉంది. అయితే ఇప్పటివరకు కేవలం 310 మంది మాత్రమే రిపోర్టు చేశారు. గత నెల 26న నియామక పత్రాలు అందజేయగా.. రిపోర్టు చేయడానికి 8 రోజులు మాత్రమే మిగిలి ఉన్నాయి. యువ ఇంజినీర్లకు తొలి పోస్టింగును గ్రామీణ ప్రాంతాల్లోని ఇస్తామని, ఎలాంటి ఒత్తిళ్లు తీసుకు రావద్దని రాష్ట్ర నీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పోస్టింగ్ ఇచ్చే సమయంలో చెప్పారు. అన్ని రకాల సదుపాయాలు ఉంటాయని భరోసా ఇచ్చారు. హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్ పరిధిలో 10 మంది ఏఈఈలకు పోస్టింగ్ ఇస్తే ఇప్పటికీ 9 మంది రిపోర్టు చేశారు. మహబూబ్‌నగర్ సీఈకి 48 మందిని కేటాయిస్తే కేవలం 8 మంది రిపోర్టు చేశారు. ఇక నల్లగొండ సీఈకి 76 మందిని కేటాయిస్తే 49 మంది, సూర్యాపేటకు 32 మందిని కేటాయిస్తే కేవలం ఇద్దరు మాత్రమే రిపోర్టు చేశారు. ఆదిలాబాద్ సీఈకి 24 మందిని కేటాయిస్తే 15 మంది, వనపర్తికి 53 మందిని కేటాయిస్తే 16 మంది, వరంగల్‌కు 30 మందిని కేటాయిస్తే కేవలం ఏడుగురు మాత్రమే రిపోర్టు చేశారు. అలాగే.. గజ్వేల్ పరిధిలో 72 మందిని కేటాయిస్తే 12 మంది, కరీంనగర్ సీఈకి 45 మందిని కేటాయిస్తే 14 మంది మాత్రమే ఇప్పటివరకు విధుల్లో చేరారు. ఈ 8 ఎనిమిది రోజుల్లో మిగితా క్యాండిడేట్స్ విధుల్లో చేరుతారా..? లేదంటే జాబ్స్‌ను వదిలేస్తారా..? అనేది తెలియకుండా ఉంది.

# 3 రోజులు... 15 బెదిరింపు కాల్స్

ముంబై: బాంబు పెట్టాం.. పేల్చిపారేస్తాం.. దమ్ముంటే కాపాడుకోండి..! అంటూ ఒక అజ్ఞాతవాసి నుంచి బెదిరింపు స్వరం. తీరాచూస్తే అంతా తూచ్. ఇదీ వరస. ఇంటర్నేషనల్, డొమెస్టిక్ ఫ్లైట్లన్న తేడా లేదు. ఉత్తుత్తి బెదిరింపులతో వేలాదిమంది ప్యాసింజర్లు బెంబేలెత్తిపోయారు. ప్రాణాలు గుప్పిట పట్టి ప్రయాణించాల్సిన పరిస్థితి. అటు.. ఏవియేషన్ యంత్రాంగానికూడా చుక్కలు కనిపించాయి. గత మూడు రోజుల్లోనే మొత్తం 15 బాంబ్ థ్రెట్స్ నమోదయ్యాయి. అక్టోబర్ 16, బుధవారం.. ఈ ఒక్కరోజులోనే ఆరు విమానాలకు బాంబు బెదిరింపులొచ్చాయి. కాకపోతే అన్నీ ఫేకే..! అందరూ క్షేమం. మూడు ఇండిగో, రెండు స్పైస్‌జెట్.. ఒకటి ఆకాశ ఎయిర్.. మొత్తం ఆరు ప్లేన్లలో ప్రయాణికుల్ని బెంబేలెత్తించాయి బోగస్ ఫోన్‌కాల్స్. ఢిల్లీ నుంచి చికాగో వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం.. అగంతకుల బెదిరింపు కారణంగా దారి మళ్లించాల్సి వచ్చింది. సీక్రెట్‌గా ఒక రిమోట్ ఎయిర్‌పోర్ట్‌లో దింపి.. అందులోని 200 మంది ప్రయాణికుల్ని కాపాడారు. వీళ్లను ఎయిర్‌లిఫ్ట్ చేయడం కోసం.. రాయల్ కెనడియన్ ఎయిర్‌ఫోర్స్‌కి చెందిన అఅ-330 యుద్ధ విమానాన్ని వాడారు. ఇటీవలే తిరుపతి విమానాశ్రయానికే బెదిరింపు లేఖ వచ్చింది. ఈ-మెయిల్ ద్వారా సీఐఎస్ఎఫ్ అధికార వెబ్‌సైట్‌కు పంపిన లేఖను గోప్యంగా ఉంచింది ఎయిర్‌పోర్టు అథారిటీ. పోలీసులకు ఫిర్యాదు చేసి, ఈ-మెయిల్ ఆధారంగా నిందితుడ్ని పట్టుకునే ప్రయత్నం జరుగుతోంది. ఒకవైపు ప్యాసింజర్లకు అసౌకర్యం.. మరోవైపు ఫ్లయిట్ షెడ్యూల్స్ మార్చాల్సి రావడం..! ఫేక్ కాల్స్‌తో ఈ హైరానా పడలేకున్నాం అంటూ ప్రైవేట్ ఎయిర్‌లైన్ సంస్థల నుంచి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి పెరుగుతోంది. అందుకే.. మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్.. ప్లస్ హోమ్ మినిస్ట్రీ.. కలిసి కూర్చుని.. హైలెవల్ మీటింగ్ పెట్టుకుని.. వాట్‌టు డూ.. వాట్‌నాట్ టూడూ అని చర్చించాయి. అగంతకుల్ని పసిగట్టి.. వాళ్లపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిసైడయ్యాయి. ఫేక్ గాళ్లందరికీ అడ్డా సోషల్ మీడియానే. ఎక్కువగా ట్వీట్ల ద్వారానే అగంతకులు ఓవరాక్షన్‌కు పాల్పడుతున్నట్టు తేలింది. వీలైతే వీళ్లను మళ్లీ విమానమెక్కనివ్వకుండా నో-ఫ్లై లిస్టులో చేర్చాలని, ఆర్థికంగా నష్టపోయిన విమానయాన సంస్థలకు వాళ్లతోనే పరిహారం ఇప్పించాలని..ఐదేళ్ల జైలు శిక్ష వేయాలని ప్రపోజల్స్ వస్తున్నాయి. ఎయిర్‌క్రాఫ్ట్ చట్టం, 1934 సబార్డినేట్ చట్టాలకు సవరణలు చేసేందుకు కేంద్రంలోని ఉన్నత అధికార వర్గాలు తెలిపాయి. దీనికి సంబంధించి న్యాయనిపుణులతో మాట్లాడి లీగల్ ఒపీనియన్ తీసుకుంటోంది కేంద్ర సర్కార్. అటు..వరుస బెదిరింపుల వెనక ఏదైనా విదేశీ హస్తం ఉందా అనే అనుమానాల్ని పరిశీలిస్తోంది కేంద్ర ప్రభుత్వం.

# మూసీపై ప్రభుత్వ ప్రతిపాదనను అఖిలపక్షం ముందుంచాలి

**– సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని డిమాండ్**



హైదరాబాద్: మూసీ సుందరీకరణపై ప్రభుత్వ ప్రతిపాదనను అఖిలపక్షం ముందుంచాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. మూసీ నది ప్రాజెక్టుపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన సమంజసంగా లేదని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే మూసీ నదిపై ఒక నిర్ణయానికి వచ్చిందని పేర్కొన్నారు. దాని అమలుకు సంబంధించిన సూచనలు మాత్రమే అడుగుతున్నదని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం, దాని ప్రక్షాళన విషయంలో ఎవరికీ భిన్నాభిప్రాయం ఉండబోదని ఆయన స్పష్టం చేశారు. ఆ పేరుమీద ప్రభుత్వం ఏమిచేయ తలపెట్టిందన్నదే అసలు విషయమని పేర్కొన్నారు. ఇతర పార్టీల కార్యాచరణ ప్రణాళికలు అడగడం హాస్యాస్పదమని తెలిపారు. ప్రభుత్వం చేయతలపెట్టిన ప్రాజెక్టు, దాని లక్ష్యాలు, ప్రణాళిక తదితర అంశాలతో కూడిన నిర్దిష్ట ప్రతిపాదనను ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని వివరించారు. అఖిలపక్ష సమావేశం ముందు ఆ ప్రతిపాదనను పెట్టి సలహాలు తీసుకోవడం సమంజసంగా ఉంటుందని సూచించారు. మరోవైపు ప్రతిపక్షాలు తమ సందేహాలను రాతపూర్వకంగా ఇస్తే, ప్రభుత్వ సమాధానం కూడా రాతపూర్వకంగా ఇస్తామంటున్నదని తెలిపారు. ఇది అప్రజాస్వామిక ధోరణి, ఏకపక్షంగా ప్రభుత్వమే ఒక నిర్ణయానికొచ్చి, దానిమీద సందేహాలు ఏమైనా ఉంటే అడగాలంటున్నదని విమర్శించారు. పైగా చర్చలు కాకుండా, లేఖల రూపంలో సమాధానమిస్తామంటున్నదని పేర్కొన్నారు. ఈ ఏకపక్ష ధోరణి సరైనదికాదని తెలిపారు. అందువల్ల ప్రభుత్వ ప్రతిపాదనను రాజకీయ పార్టీలకు అందజేసి, అధ్యయనానికి తగు సమయమిచ్చి, అఖిలపక్ష సమావేశాన్ని పిలవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రైల్వేలకు మహర్దశ

సికింద్రాబాద్: తెలంగాణలో రైల్వే లైన్ల అభివృద్ధిపై భారత రైల్వే దృష్టిపెట్టింది. గడిచిన పదేళ్లలో రైలుమార్గాల విస్తరణ, విద్యుదీకరణ, మూడో లైన్ పనులు చేస్తోంది. కొత్త రైలు మార్గాలను కూడా ప్రతిపాదించింది. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం మూడు రైల్వే స్టేషన్లతోపాటు కొత్తగా చర్లపల్లి రైల్వే టెర్మినల్ కూడా అందుబాటులోకి వస్తుంది. అయినా రైళ్ల రద్దీకి అనుగుణంగా జంక్షన్లు లేవు. ఈ నేపథ్యంలో ప్రస్తుత రద్దీ, భవిష్యత్‌లో పెరగనున్న రైళ్లను దృష్టిలో ఉంచుకుని మరో రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు?నడికుడి మార్గంలో నల్గొండ జిల్లా సరిహద్దులో ఉన్న విష్ణుపురం రైల్వే స్టేషన్‌ను రైల్వే జంక్షన్‌గా మార్చాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించిందిఇదిలా ఉంటే.. దామచర్ల మండలం వీర్లపాలెం వద్ద 20 వేల మెగావాట్ల సామర్థ్యంలో తెలంగాణలోనే అతిపెద్ద థర్మల్ విద్యుత్ పవ్లాంటును నిర్మిస్తున్నారు. దీనికి సమీపంలోనే విష్ణుపురం రైల్వే స్టేషన్ ఉంది. యాదాద్రి థర్మల్ ప్లాంట్‌కు ప్రతీరోజు 21 వ్యాగన్ల బొగ్గు పెద్దపల్లి జిల్లా రామగుండం నుంచి సరఫరా చేయాల్సి ఉంటుంది. జాన్‌పహాడ్ మార్గంలో ప్రస్తుతం ఉన్న రైల్వే లైన్‌కు అదనంగా మరో లైన్ నిర్మిస్తున్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని విష్ణుపురం స్టేషన్‌ను జంక్షన్‌ను చేయాలని అధికారులు ప్రతిపాదించారు. రైల్వే జంక్షన్ ఏర్పాటు చేయాలంటే.. మూడు రైలు మార్గాలు ఒకేచోట కలవాలి. విష్ణుపురం వద్ద గుంటూరు?బీబీనగర్ రైల్వేలైన్ మార్గం ఒక్కటే ఉంది. దీనిని రెండు వరుసలుగా విస్తరిస్తున్నారు. మిర్యాలగూడ?గుంతకల్లు రైల్వేలైన్ సైతం త్వరలోనే అందుబాటులోకి రానుంది. ఈ మార్గంలో రైల్లు నడిపితే రద్దీ పెరుగుతుంది. విష్ణుపురం రైల్వే స్టేషన్ రద్దీగా మారుతుంది. ఇక గుంటూరు?జాన్‌పహాడ్ లైను, వీర్లపాలెం థర్మల్ ప్లాంటు ట్రైన్ మార్గాలు సైతం ఇక్కడే కలుస్తాయి. ఈ నేపథ్యంలో ఇక్కడే జంక్షన్ ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం రైల్వే లైన్ల నిర్మాణం జరుగుతోంది. త్వరలోనే జంక్షన్‌కు అవసరమైన విద్యుత్, రైల్వే సురక్షిత సౌకర్యాలు కల్పించనున్నారు. రైలు ప్రమాదాల నివారణకు భారత రైల్వే సంస్థ ఇటీవలే కవచ్ టెక్నాలజీని అందుబాటులోకి తెచ్చింది. ఈ టెక్నాలజీని కూడా విష్ణుపురం జంక్షన్‌లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. యాదాద్రి థర్మల్ ప్లాంటుకు 5 కిలోమీటర్ల మేర రైల్వేలైన్ ఏర్పాటు చేస్తున్నారు. దీనికి అనుసంధానంగా రైల్వే జంక్షన్‌లో అవసరమైన పనులు జరిపించాలని రైల్వే అధికారులు నిర్ణయించారు.

# 21 నుంచి గ్రూప్ వన్ మెయిన్స్

హైదరాబాద్: గ్రూప్ 1 మెయిన్స్‌కు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. దీనికి సంబంధించి సీఎస్ శాంతికుమారి ప్రకటన విడుదల చేశారు. ఈనెల 21వ తేదీ నుండి 27 వ తేదీ వరకు జరిగే గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు ఎలాంటి పొరపాట్లు లేకుండా నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు. గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, సంబంధిత ఉన్నతాధికారులతో సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం నుండి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు పాల్గొనగా, సచివాలయం నుండి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో 46 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. పరీక్షలు నిర్వహించే అన్ని కేంద్రాల వద్ద ఏవిధమైన అవకతవకలు, అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు, విస్తృత స్థాయిలో సీనియర్ అధికారులతో పర్యవేక్షణను ఏర్పాటు చేసినట్లు తెలిపారు సీఎస్. జిల్లా కలెక్టర్లు నేరుగా ఈ పరీక్షల నిర్వహణను పర్యవేక్షిస్తారని, సంబంధిత పోలీస్ కమిషనర్లు కూడా బందోబస్తు ఏర్పాట్లను చేపడుతారని తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఏవిధమైన స్వల్ప సంఘటనలు జరుగకుండా అత్యంత అప్రమత్తంగా ఈ పరీక్షల నిర్వహణ విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, 2011 తర్వాత గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు జరుగుతున్నాయని, ప్రతీ అంశంలోనూ అత్యంత జాగ్రత్తగా విధులు నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికత, సోషల్ మీడియా యాక్టివ్‌గా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పరీక్షల నిర్వహణ కూడా సవాలుతో కూడుకుంటున్నదని, ఈ నేపథ్యంలో ఏవిధమైన అపోహలు, వదంతులకు తావివ్వకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. ఇటు, గ్రూప్ 1 జరిగే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృతమైన బందోబస్తుతోపాటు అంతా ప్రశాంతంగా కొనసాగేందుకు అన్ని చర్యలు చేపట్టామని డీజీపీ జితేందర్ తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తారు. టీజీపీఎస్సీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా వీటిని పర్యవేక్షిస్తారు. పరీక్షల నిర్వహణలో ప్రతి స్టెప్‌లోనూ కచ్చితమైన నియమ నిబంధనలు పాటించేలా స్పష్టమైన మార్గదర్శకాలు అందజేశారు అధికారులు.

బయోమెట్రిక్ హాజరు తీసుకునేందుకై ప్రత్యేక సిబ్బంది నియామకం మధ్యాహ్నం 1.30 గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించరు దివ్యాంగులకు ప్రత్యేకంగా ఒక గంట సమయం అదనంగా కేటాయింపుఎవరికైతే పరీక్ష రాయడానికి సహాయకులు (స్క్రైబ్) అవసరమో, ఆ అభ్యర్థుల హాల్ టికెట్లపై ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది స్క్రైబ్‌ల సహాయంతో పరీక్షలు రాసే వారికి ప్రత్యేకంగా 4 కేంద్రాలను ఏర్పాటు చేస్తారు అన్నిపరీక్షా కేంద్రాల 46 ప్రత్యేక వైద్య శిబిరాలు నిరంతరం విద్యుత్ సరఫరా అందించేవిలా చర్యలు అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు

# అన్వితా... మోసాల పంట...

హైదరాబాద్: తెలంగాణలో రియల్ భూం కొన్ని కంపెనీలకు కాసుల పంట కురిపిస్తోంది. వివాదాస్పద భూముల్లో పాగా వేయడం, కస్టమర్లకు అంటగట్టి తప్పించుకోవడం షరా మామూలే. కొన్ని కంపెనీలు అయితే ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసి బోర్డు తిప్పేస్తాయి. దీనికి చక్కటి ఉదాహరణ సాహితీ ఇన్‌ఫ్రా. సామాన్యుల సొంతింటి కలను ఆసరాగా చేసుకుని ప్రీలాంచ్ పేరుతో డబ్బులు వసూలు చేసే కంపెనీలు చాలానే ఉన్నాయి. వాటిలో అన్విత బిల్డర్స్ ఒకటి. తాజాగా ఈ కంపెనీకి సంబంధించిన ఆఫీసులు, ఓనర్ల ఇళ్లలో ఐటీ అధికారులు సోదాలకు దిగడంతో ఈ కంపెనీ వ్యవహారాలపై చర్చ జరుగుతోంది. అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాలు నిర్వహించారు ఐటీ అధికారులు.

వచ్చిన ఆదాయానికి చెల్లించిన పన్నులకు మధ్య భారీగా తేడాలు ఉన్నట్టు గుర్తించారు. అంతేకాదు భారీగా పన్ను ఎగవేసినట్టు కూడా తేలింది. అన్విత బిల్డర్స్ కార్యాలయాల్లో భారీగా రికార్డులను సీజ్ చేశారు. జూబ్లీహిల్స్, రాయదుర్గం, చైతన్యపురి, మలక్‌పేట్, కొల్లూరులోని ఎండీ బొప్పన అచ్యుతరావు, డైరెక్టర్ బొప్పన అనూప్ ఇళ్లు, ఆఫీసుల్లో ఈ సోదాలు చేశారు అధికారులు. సింగపూర్, దుబాయ్‌లో ఇంటీరియర్ బిజినెస్ ద్వారా భారీగా ఆదాయాన్ని సంపాదించినట్టు గుర్తించారు అధికారులు. అసలు ఈ కంపెనీకి పెట్టుబడులు ఎక్కడి నుంచి వచ్చాయన్న దానిపై యాజమాన్యం, డైరెక్టర్లపై ప్రశ్నల వర్షం కురిపించారు. మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు కూడా తేల్చినట్టు తెలుస్తోంది. నిజానికి అన్విత బిల్డర్స్ చేస్తున్న ప్రాజెక్టులన్నీ నిర్మాణ దశలోనే ఉన్నాయి. బాచుపల్లి లో భువి రెసిడెన్సీ పేరుతో 2021లో ఓ చిన్న ప్రాజెక్ట్ చేపట్టగా, అది 2023లో పూర్తి చేసింది. తర్వాత కొల్లూరుపై కన్నేసింది. అన్వితా ఇవానా, అన్విత హై9 పేరుతో దశల వారీగా ప్రాజెక్టులు చేపట్టింది. అలాగే అన్విత అమరి, అన్విత కమర్షియల్ పేర్లతో మొత్తం 60 ఎకరాల్లో నిర్మాణాలు చేపట్టింది. ఇవన్నీ నిర్మాణ దశలోనే ఉన్నాయి. కానీ, ప్రీలాంచ్ పేరుతో ముందుగానే డబ్బులు వసూలు చేసింది. ఇవానా ప్రాజెక్టును 22.15 ఎకరాల్లో రెండు దశల్లో పూర్తయ్యేలా చేపట్టింది. మొదటి దశలో 12.9 ఎకరాల్లో 15 అంతస్తుల్లో రెండు టవర్ల నిర్మాణం ఉంటుందని, 2024 డిసెంబర్‌కు పూర్తి చేస్తామని చెప్పింది. రెండో దశలో 9.25 ఎకరాల్లో 36 అంతస్తుల్లో 4 భారీ టవర్లను నిర్మిస్తామని, 2027లో దీన్ని పూర్తి చేస్తామని కస్టమర్లను నమ్మించింది. ఇది రూ.2వేల కోట్ల మెగా ప్రాజెక్ట్. ఇంత మొత్తంలో డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయనేది పెద్ద ప్రశ్న. ప్రీలాంచ్ పేరుతో కొంత వసూళ్లు చేసినా, ఇంకా ఇతర ప్రాజెక్టుల్లోనూ భారీగా పెట్టుబడులు పెడుతోంది. త్వరలో నీలాద్రి ఫామ్స్ పేరుతో ఫామ్ ల్యాండ్ ప్రాజెక్ట్‌నూ చేపడుతున్నట్టు చెప్పింది. ఇక, సంస్థ డైరెక్టర్ బొప్పన అనూప్ అనేక కంపెనీల్లో డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నాడు. చిన్న వయసులోనూ ఇన్ని సంస్థల్లో కీలకంగా వ్యవహరించడంతో ఐటీ శాఖకు అనేక అనుమానాలు కలిగాయి. దీంతో సోదాలకు దిగింది. కీలక విషయాలు వెలుగుచూశాయి.

# వ్యాక్సిన్ రాజధానిగా భారత్...

న్యూఢిల్లీ: గత సంవత్సరంలో ప్రపంచంలో అందించిన సగం వ్యాక్సిన్‌లను భారతదేశం ఉత్పత్తి చేసింది. మొత్తం ఎనిమిది బిలియన్ డోస్‌లలో నాలుగు బిలియన్ డోస్‌లు భారతదేశంలో తయారు చేయబడ్డాయి. యుఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024లో కేంద్ర ఆరోగ్య కార్యదర్శి పుణ్య సలీల శ్రీవాస్తవ ఈ సమాచారాన్ని అందించారు. ఫార్మాస్యూటికల్స్ రంగంలో భారతదేశం గ్లోబల్ లీడర్‌గా ఆవిర్భవించిందని, జెనరిక్ ఔషధాల ఉత్పత్తి, ప్రధాన సరఫరాదారుగా ప్రపంచంలోనే మూడవ స్థానంలో ఉందని ఆయన అన్నారు. ప్రపంచం మొత్తం కరోనా మహమ్మారితో పోరాడుతున్నప్పుడు కూడా భారతదేశం.. మన దేశంలో తయారు చేసిన వ్యాక్సిన్‌ను ప్రపంచానికి అందజేసింది. భారతదేశం అనేక దేశాలకు ఉచిత వ్యాక్సిన్‌ను అందించింది. ప్రపంచ ఆరోగ్య వ్యవస్థకు భారతీయ ఔషధ పరిశ్రమ భారీ పోదుపును అందించిందని పుణ్య సలీల శ్రీవాస్తవ అన్నారు. 2022 సంవత్సరంలో భారతీయ కంపెనీలు ఉత్పత్తి చేసే ఔషధాల వల్ల అమెరికా ఆరోగ్య వ్యవస్థకు 219 బిలియన్ డాలర్లు ఆదా అవుతాయి. 2013 నుండి 2022 వరకు ఈ పొదుపు 1.3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లు.గత ఏడాది ప్రపంచవ్యాప్తంగా 8 బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగా.. వాటిలో సగం భారత్‌లోనే తయారయ్యాయని కేంద్ర ఆరోగ్య శాఖ సెక్రటరీ పుణ్య సలీల శ్రీవాస్తవ తెలిపారు. గురువారం యుఎస్–ఇండియా స్ట్రాటజిక్ పార్టనర్‌షిప్ ఫోరమ్ నిర్వహించిన వార్షిక ఇండియా లీడర్‌షిప్ సమ్మిట్ 2024లో ఆమె ఈ మేరకు ప్రసంగించారు. భారత్ ఫార్మాస్యూటికల్స్‌లో గ్లోబల్ లీడర్‌గా అవతరించిందని, మూడవ అతిపెద్ద ఉత్పత్తిదారుగా, జనరిక్ మెడిసిన్ కీలక సరఫరాదారుగా నిలిచినట్లు పుణ్య తన ప్రసంగంలో తెలిపారు. ఈ రంగంలో భారత్ ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలకు గణనీయమైన సహకారం అందించేందుకు దారితీస్తుందన్నారు. ఇందులో యూఎస్ హెల్త్‌కేర్ సిస్టమ్ సహకారం కూడా ఉన్నట్లు పేర్కొన్నారు.యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వెలుపల అత్యధిక సంఖ్యలో యూఎస్ ఎఫ్డీయే – ఆమోదించబడిన ఔషధ కర్మాగారాలు కలిగి ఉండటమే అందుకు నిదర్శనం. అమెరికా వెలుపల ఉన్న యూఎస్ ఎఫ్డీయే– ఆమోదించబడిన ప్యాంట్‌లలో వీటి సంఖ్య దాదాపు 25 శాతంగా ఉంది. భారత్ కంపెనీల్లో తయారు చేసిన మందుల పంపిణీ ద్వారా 2022లో యూఎస్ హెల్త్‌కేర్ సిస్టమ్‌కి 219 బిలియన్ డాలర్లు పొదుపును అందించాయి. 2013 ? 2022 మధ్య మొత్తం 1.3 ట్రిలియన్ డాలర్ల పొదుపును అందించాయని ఆమె పేర్కొన్నారు. మందులు మాత్రమే కాకుండా వ్యాక్సిన్ ఉత్పత్తిలో కూడా భారత్ ముందుంది. ప్రపంచ వ్యాక్సిన్ల తయారీలో గణనీయమైన వాటాతో ముందుగు సాగుతుంది. భారత్ 'ప్రపంచ ఫార్మసీ'గా దాని పాత్రను నొక్కి చెబుతుందని ఆమె చెప్పారు. ప్రపంచంలో తయారయ్యే వ్యాక్సిన్‌లలో 50 శాతం ఒక్క భారత్‌లోనే తయారవుతున్నట్లు పుణ్య తెలిపారుగత ఏడాది ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది బిలియన్ల వ్యాక్సిన్ డోస్‌లను తయారు చేసి పంపిణీ చేయగా, నాలుగు బిలియన్ డోస్‌లు భారత్లోనే తయారు చేసినట్లు ఆమె చెప్పారు. పటిష్టమైన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను నిర్ధారించడానికి భారత్ మెడికల్ ఎడ్యుకేషన్‌ను సంస్కరించిందని, జాతీయ వైద్య కమిషన్ చట్టం, ఇతర సంబంధిత చట్టాలలో కాలం చెల్లిన నియంత్రణ ఫ్రేమ్‌వర్క్‌లను భర్తీ చేసిందని ఆమె పేర్కొన్నారు.

ఇది వైద్య, నర్సింగ్ కాలేజీల సంఖ్య, నమోదులో గణనీయమైన పెరుగుదలకు దారితీసిందన్నారు. ఇది ఆరోగ్య సంరక్షణలో వృత్తిపరమైన లభ్యతలో అసమానతలను పరిష్కరిస్తుందని ఆమె చెప్పారు. పర్యవసానంగా జాతీయ, ప్రపంచ అవసరాలను తీర్చగల ఆరోగ్య శ్రామిక శక్తిని ఉత్పత్తి చేయడానికి భారత్ సిద్ధంగా ఉందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రయత్నాలు భారత్‌లో ఆరోగ్య సంరక్షణ నాణ్యత, స్థాయి, ఖర్చు క్రమంగా మెరుగుపరిచాయని పుణ్య పేర్కొన్నారు. 2013–2014.. 2021–2022 మధ్య కాలంలో మొత్తం ఆరోగ్య వ్యయం వాటా 25 శాతం తగ్గడమే మా విస్తరించిన ఆరోగ్య సంరక్షణ సేవలకు నిదర్శనమని ఆమె చెప్పారు. హెల్త్ కేర్ సెక్టార్‌లో ఇండో–యుఎస్ భాగస్వామ్యంపై పుణ్యా మాట్లాడుతూ.. కోవిడ్ వంటి మహమ్మారిని ఎదుర్కోవడంలో సంసిద్ధత, యాంటీ–మైక్రోబయల్ రెసిస్టెన్స్‌లలో.. నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ ( ఎన్సీడీసీ), యూఎస్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సిడిసి ) మధ్య ఉన్న బలమైన భాగస్వామ్యాన్ని తెలుపుతుంది. యూఎస్ సిడిసి సహకారంతో నిర్వహిస్తున్న ఎన్సీడీసీ, ఎఅఓఖీ ఫీల్డ్ ఎపిడెమియాలజీ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లను భారత్ అభినందిస్తున్నట్లు తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 200 మందికి పైగా ఎపిడెమిక్ ఇంటెలిజెన్స్ సర్వీసెస్ అధికారులు ట్రైనింగ్ పొందారని, మరో 50 మంది శిక్షణ పొందుతున్నారని ఆమె అన్నారు. బయో–ఫార్మాస్యూటికల్ సప్లై చైన్, ప్రపంచ సరఫరా గొలుసులను ఆప్టిమైజ్ చేయడానికి, బలోపేతం చేయడానికి బయో–5 కూటమి ద్వారా సింగిల్–సోర్స్ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గించనున్నట్లు తెలిపారు.ఉమ్మడి వ్యూహాత్మక ఫ్రేమ్‌వర్క్‌ను ప్రారంభించడానికి భారత్–యుఎస్ కూడా అంగీకరించాయి. 2023లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ క్యాన్సర్‌పై పోరాటానికి కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. యుఎస్–భారత్ క్యాన్సర్ మూన్‌షాట్ డైలాగ్ ఆగస్టులో ప్రారంభించినట్లు తెలిపారు. యుఎస్–ఇండియా బయోమెడికల్ పరిశోధన సహకారాన్ని పెంపొందించడం, గర్భాశయ క్యాన్సర్‌పై దృష్టి సారించడం దీని ప్రధాన లక్ష్యమని పుణ్య పేర్కొన్నారు. ఇది ఎయిమ్స్, టాటా మెమోరియల్ హాస్పిటల్ వంటి సంస్థలతో భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నట్లు ఆమె తెలిపారు. ఇది 'వన్ వరల్డ్, వన్ హెల్త్' విజన్‌ను ప్రతిబింబిస్తుందన్నారు. ఇండో–పసిఫిక్ ప్రాంతంలో క్యాన్సర్ పరీక్షలు, రోగనిర్ధారణకు 7.5 మిలియన్ డాలర్ల నిధులు కేటాయించామన్నారు. రేడియోథెరపీ, క్యాన్సర్ నివారణకు గవి, క్వాడ్ ప్రోగ్రామ్‌ల కింద ప్రపంచ దేశాలకు భారత్ 40 మిలియన్ల వ్యాక్సిన్లు అందిస్తుందని తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో భారత్–యుఎస్ ఉమ్మడి భాగస్వామ్యం ఆరోగ్య సవాళ్లను పరిష్కరించడానికి సహకారం అందిస్తుందని పుణ్య తన ప్రసంగంలో స్పష్టం చేశారు.

# గురుకుల సీటు కోసం – 75 వేలు తీసుకొని మోసం

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

కరీంనగర్: తన కొడుకుకు బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సీట్ ఇప్పిస్తానంటూ రూ. 75 వేల రూపాయలు తీసుకొని మోసం చేసినఘటన కరీంనగర్ జిల్లాలో ఆలస్యంగా వెలుగు చూసింది. గన్నేరువరం మండల కేంద్రంలోని అక్షర మీసేవ నిర్వాహకులు తెల్ల రవీందర్, మహేష్ అనే అన్నదమ్ములు ఇద్దరు పై కరీంనగర్ కు చెందిన వడ్లకొండ వాణి గన్నేరువరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. చొప్పదండి బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో సీటు ఇప్పిస్తా నంటూ నమ్మించి 75 వేలు తీసుకున్నారని మహిళ ఆరోపించింది. సీటు రాకపోవడంతో.. మీ సేవా నిర్వహకులు డబ్బులు ఇవ్వకుండా మోసం చేశారని ఆవేదన వ్యక్తం చేసింది. తన డబ్బులు తనకు ఇప్పించి న్యాయం చేయాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొంది రజిని. తన దగ్గర డబ్బులు తీసుకున్నట్టు ఆడియో సంభాషణను కూడా పోలీసులకు అప్పగించినట్లు బాదితురాలు తెలిపారు. బాదితురాలి ఫిర్యాదు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# మూసీ ప్రక్షాళకు రైతులు ఉద్యమించాలి

నల్లగొండ: మూసీ ప్రక్షాళనపై బీఆర్ఎస్, బీజేపీ పార్టీల తీరును శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఎండగట్టారు. –రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన మూసీ ప్రక్షాళన ప్రాజెక్ట్ స్వాగతిస్తున్నాను. వాజ్ పాయ్ ప్రభుత్వం హయాంలోనే నదుల ప్రక్షాళన కు అడుగు పడింది. కేసిఆర్ సైతం రివర్ ఫ్రంట్ పేరుతో ప్రణాళిక తీసుక వచ్చారు. గత ప్రభుత్వాలు కేవలం మాటలకే పరిమితం అయ్యాయి. మూసీ పరివాహక ప్రాంతాల ప్రజల కోసం నందనవనంలో గతంలోనే వేయికి పైగా ఇళ్లు నిర్మించి ఇచ్చారు. ఇవాళ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్తగా ఏదో చేస్తున్నట్టు వ్యతిరేక ప్రచారం చేయడం కరెక్ట్ కాదని అన్నారు. యాదాద్రి, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో రైతులు వేల ఎకరాల్లో పంటలు సాగు చేస్తున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ తెలివిగా మాట్లాడుతున్నారు. ఆయన వైఖరి చూస్తే ఆశ్చర్యం వేస్తుంది. ఆయన హయాంలో ఇష్టం వచ్చినట్టుగా భారీ అంతస్తులకు అనుమతులు ఇచ్చారు. డ్రైనేజ్, నాలాల వ్యవస్థలు గాలికి వదిలి వేశారు. మనం చేస్తే సుందరీకరణ.. అవతలి వారు చేస్తే వేరేదా..? ప్రత్యేక బోర్డు పెట్టి చైర్మెన్ ను కూడా పెట్టింది మీరే కదా. వాజ్ పాయ్ హయాం లో నదుల ప్రక్షాళన ఈటెల రాజేందర్ కు తెలియదా? ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రజలు ప్రతిపక్షాల తీరును ఎండగట్టాలి. అవసరం అయితే మూసీ ప్రక్షాళన కోసం ఉద్యమానికి దిగాలని అన్నారు.

# ఎవరికి వారే.. యమునా తీరే...

కమలంలో నేతల కవ్వింతలు

హైదరాబాద్: తెలంగాణలో భారతీయ జనతా పార్టీకి ప్రజా సమస్యలు పట్టవా? మత విద్వేషాల మీద వున్న శ్రద్ధ ప్రజా సమస్యల పరిష్కారంపై ఉండదా?.. రోజుకొక వివాదంతో రచ్చ చేస్తోన్న నేతల తీరు మారదా? ఒకరు హిందువులపై నోరు పారేసుకుంటే మరొకరు సొంత పార్టీపైనే విమర్శలు గుప్పిస్తుంటారు. సొంత పార్టీ కార్యలయం ఉండగా.. దాన్ని వదిలేసి ప్రెస్ క్లబ్‌ను నమ్ముకుని రాజకీయం చేస్తుంటారు. ఇక ఎప్పుడో మొదలైన పాత, నేతల మధ్య రచ్చకి తెర పడదు. దాంతో తెలంగాణలో అధికారంలోకి రావాలని బీజేపీ కంటున్న కలలు నెరవేరే పరిస్థితే లేదన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.బీజేపీ ఆ పార్టీకి ప్రధాన బలం కులం, మతం సెంటిమెంట్లు.. అందుకే ఆ పార్టీలో ఎంట్రి ఇచ్చిన వారందరూ హిందుత్వ అస్త్రంతోనే రాజకీయం చేయాలని చూస్తుంటారు. అందుకు నిదర్శనంగా నిలుస్తున్నారు తెలంగాణ బీజేపీ నేతలు. పదవులు లేని నేతలే కాదు, బీజేపీ ప్రజాప్రతినిధులు కూడా అదే వాయిస్ వినిపిస్తుంటారు. గతంలో మసీదులు తవ్వితే శవాలు వస్తే మీకు శివ లింగాలు వస్తే మాకు అంటూ సంచలన వాఖ్యలు చేసి వార్తల్లోకి ఎక్కిన కేంద్ర మంత్రి బండి సంజయ్ నుంచి నేటి నిజామాబాద్ ఎంపీ ధర్మపూరి అరవింద్ వరకు విద్వేషాలతో కూడిన ప్రసంగాలతో వివాదాలకు అడ్రెస్ గా నిలుస్తున్నారు.మత మీటర్ లేనిదే కిలో మీటర్ నడవలేని నేతల్లో రాజాసింగ్, బండి సంజయ్ లు ముందుంటారు. గల్లీ లీడర్ ఏం మాట్లాడినా చెల్లుబాటై ఉండొచ్చు. కానీ ఒక గౌరవప్రదమైన పదవుల్లో ఉన్నమనే సోయి లెకుండా నోటికొచ్చింది మాట్లాడుతున్న తీరు ఆ పార్టీలో దుమారం లేపుతున్నాయి. హిందుత్వం ముసుగున రెచ్చగొట్టి రాజకీయాలు చేయడం తప్ప, రాజాసింగ్, బండి సంజయ్ కు ఏం తెలియదనే విమర్శలు వస్తున్నాయి. మంత్రి పదవిలో వుండి నోటికొచ్చింది మాట్లాడటాన్ని ఏమంటారో బండి సంజయ్‌కు కాకపోయిన ఆ పార్టీ హైకమాండ్ కైనా తెలియాలి కదా అని అన్ని పార్టీల నుంచి విమర్శలు వస్తున్నాయి. అంతేకాదు రాజాసింగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసినా తీరు మారలేదనే టాక్ వినిపిస్తోంది. ఇట్లాంటి మత మీటరు కలిగిన నేతలకు గౌరవప్రదమైన పదవులు అప్పగించడం పట్ల బీజేపీజాతీయ నేతలు కూడా ప్రత్యర్థులకు టార్గెట్ అవుతున్నారు.హైదరాబాద్ పేరు మారుస్తాం. మజీదులు తవ్వితే శవాలు వస్తే మీకు, శివ లింగాలు వస్తే మాకు వంటి మాటలు మనుషుల మధ్య విద్వేషాలు పెంచుతాయి తప్ప.. మీ పార్టీ మైలేజ్ పెరుగుతుందని అనుకోవడం అవివేకమే అవుతోంది తప్ప మరోకటి కాదన్న విమర్శలు వస్తున్నాయి. రెండు సార్లు పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన బండి సంజయ్ పై ఇటు పొలిటికల్‌గాను.. కేంద్రమంత్రిగా వ్యవహరిస్తున్న తీరుపై అన్ని వర్గాల్లోను వ్యతిరేకత వస్తుంది.ప్రభుత్వాన్ని పడగొడుతాం, ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారంలోకి వస్తాం, రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి వుంటే కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపించే వాళ్ళం, కేసీఆర్‌ఆస్తులను జప్తు చేసేవాళ్లం, కవిత బెయిల్ అంశంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యి అభిషేక్ మనుసింగ్ ను తెలంగాణ నుంచి రాజ్యసభకు పంపించారనే ప్రకటనలు చేసి ఆయన నవ్వుల పాలయ్యారనే టాక్ వినిపించింది. అంతేకాదు కవిత బెయిల్ వచ్చిన రోజే కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒప్పందం ప్రకారమే కవితకు బెయిల్ వచ్చిందని బండి సంజయ్ నోరు పారేసుకుని, సుప్రీం కోర్ట్ పరువు తీశారనీ, ఆయనను వెంటనే హోశాఖ సహాయ మంత్రి పదవి నుంచి తొలగించాలనే డిమాండ్లు కూడా వినిపించాయి.సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఏపీసోడ్లో ఆ పార్టీ ఆర్మూర్ ఎమ్మెల్యే పైడీ రాకేష్ రెడ్డి హిందువులకు చీము నేత్తురు లేదా, గాజులేసుకుని కూర్చొన్నారా అనే రేంజ్ లో విరుచుకుపడ్డారు. ఇక మాధవి లత రూటే సపరేట్. మాటకు ముందు, మాటకు వెనక సనాతనం, హిందుత్వం తప్ప ప్రజలు, ప్రజా సమస్యలు అనే ముచ్చటే వుండదనే టాక్ ఉంది. ముత్యాలమ్మ టెంపుల్ అంశంలో ఒక కేంద్ర మంత్రి సమగ్ర విచారణ జరగాలని అంటారు, ఇంకో కేంద్రమంత్రి వెళ్లి నోరు పారేసుకుంటున్నారు. బీజేపీ చేస్తేనే హిందుత్వ యాగాలా..? పూజలా..? మిగిత ఎవరు చేసినా అవి హిందుత్వ యాగాలు పూజలు కాదా..? బీజేపీ నాయకులే హిందువులా ఇంకేవరు హిందువులు కాదా అనే ప్రశ్నలు అన్ని వర్గాల నుంచి వినిపిస్తున్నాయి.తాజాగా ఆ పార్టీ నిజమాబాద్ ఎంపీ ధర్మాపురి అరవింద్ ఆ జాబితాల్లోకి చేరారు. సికింద్రాబాద్ ముత్యాలమ్మ టెంపుల్ ఎపిసోడ్ లో స్పందించిన ఆయన నుపుర్ శర్మకు మద్దతు తెలిపినందుకు రాజస్థాన్ లో ఒకర్ని గొంతు కోసి చంపేశారనీ, దాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరికలు జారీ చేశారు. అంటే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గొంతులు కోసే పద్ధతిని ప్రోత్సహిస్తారా..? లేక బీజేపీ అధికారంలో వున్న రాస్ట్రాలలో గుడులు, మజీదులు, చర్చీలు దాడులకు గురికావడం లేదా అన్న ప్రశ్నలకు అరవింద్ సమాధానం చెప్పాలంటున్నారు. అంతేకాదు బీజేపీ ఎంపీనని మర్చిపోయినట్లు సొంత పార్టీపైనే నిప్పులు చెరిగిన ఆయన దెబ్బకు ముత్యాలమ్మ ఎపిసోడ్ సైడ్ అయిపోయింది.మొత్తం మీదా బీజేపీలో ప్రజా ప్రతినిధులు వివాదాస్పద వాఖ్యలతో అసలే అంతమాత్రంగా ఉన్న పార్టీ పరువును మరింత బజారున పడుస్తున్నారని కాషాయ కేడర్ అసహనం వ్యక్తం చేస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో తెలంగాణలో పుంజుకోవాలని పార్టీ పెద్దలు కంటున్న కలలు కల్లలుగానే మిగిలిపోతాయంటున్నారు

# యాంటీ డ్రగ్స్ కమిటీల ఏర్పాటుకు కసరత్తు

### – ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి: జిల్లాలో మాదక ద్రవ్యాలను నియంత్రణకు విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీ లను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబం ధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత అధికా రులతో నిర్వహించిన సమావే శంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాల యాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలలతో పాటు ప్రైవేట్ విద్యా సంస్థల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగా హన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు డ్రగ్స్, ఇతర మాదకద్రవ్యాలు అలవాటు ఉన్న వారిని గుర్తించి వారిని పునరావాస కేంద్రాల ద్వారా అలవాటు మానిపించాలని అన్నారు. విద్యా సంస్థల్లో నిర్వహించే పేరెంట్ టీచర్స్ సమావేశాల్లోనూ డ్రగ్స్, గంజాయి విని యోగం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. చుట్టుపక్కల ఎవరైనా పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడినట్లు తెలిస్తే వెంటనే సమాచారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకో వాలని అన్నారు. జిల్లాలో గంజాయితో పాటు గుడుంబా నివారణకు సైతం అవసరమైన చర్యలు కచ్చితంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించేందుకు గోదావరిఖని ఆసుప త్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేశామన్నారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలోని ఆసుపత్రులు, మెడికల్ షాపులలో స్టాక్ వివరాలను ప్రతి నెల తనిఖీ చేయాలని కలెక్టర్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌కు సూచిం చారు. చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఏసీపీ జి క్రిష్ణ, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, డీఎఫ్ఓ శివయ్య, ఎక్సైజ్ శాఖ ఈఎస్ మహిపా ల్‌రెడ్డి, డీఈవో డి మాధవి, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్‌ఖాన్, జిల్లా ఇంటర్మీడియట్ అధి కారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధునీకరణతోనే కల్లుగీత వృత్తిలో ఉపాధి అవకాశాలు

**– తాటి ఉత్పత్తి పరిశ్రమలకు సర్కారు సహకరించాలి**

**– కల్లు ఉపయోగాలపై ప్రభుత్వం హోర్డింగులు పెట్టాలి**

**– వనాల కోసం ప్రతి సొసైటీకి ఐదెకరాల భూమివ్వాలి**



హైదరాబాద్: ఆదరణ కోల్పోతున్న కల్లుగీత వృత్తికి జీవం పోసేందుకు ఆ వృత్తిని ఆధునీకరణ చేయా ల్సిన అవసరముందని కల్లుగీత కార్మిక సంఘం (కేజీకేఎస్) రాష్ట్ర స్థాయి సదస్సులో వక్తలు అభిప్రాయపడ్డారు. విద్యావంతులైన యువత కోసం తాటి ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలని కోరారు. అందుకనుగుణంగా ప్రభు త్వాలు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎన్నో పోషక విలువ లున్న కల్లు తాగడంపై కార్పొరేట్ సంస్థలు ప్రతికూల ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కల్లు తాగితే కలిగే ప్రయోజనాలపై ప్రభుత్వం విరివిరిగా హోర్డింగులు ఏర్పాటు చేయాలని కోరారు. మార్కెట్లో లభించే కూల్‌డ్రింక్స్ కంటే కల్లు తాగడం వందల రెట్లు మేలని గుర్తు చేశారు. గీత వృత్తికి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు ప్రతి సొసైటీకి జీవో 560 ప్రకారం ఐదెకరాల భూమి కేటాయించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆ సంఘం 67వ వార్షికోత్సవాల సందర్భంగా 'తెలంగాణలో పదేండ్ల ప్రయాణం– కల్లు గీత వృత్తి ఉపాధి అవకాశాల'పై ఆ సంఘం అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ చైర్మెన్ నూతి శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మికులు ఆర్థిక, రాజకీయ రంగాల్లో ముందుకు పోవాలన్నారు. ట్యాంక్ బండ్‌పై సర్వాయి పాపన్న విగ్రహం ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. జనగామ జిల్లాకు ఆయన పేరు పెట్టేందుకు కృషి చేస్తామన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్ కోసం గతంలో 300 దరఖాస్తులకు మాత్రమే పరిమితి ఉండేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం దానిని వెయ్యికి పెంచిందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో పొందుపరిచిన అన్ని అంశాలను అమలు చేసేలా తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. బీసీ కులగణన సమయంలో కేజీకేఎస్ కీలకంగా పని చేసి అన్ని వివరాలు నమోదయ్యేలా కృషి చేయాలని సూచించారు. 'కామటమ్మ రక్షణ కవచం' పథకం గీత కార్మికుల ప్రాణాలను కాపాడుతోందన్నారు. టాడీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ పల్లె రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్లు గీత కార్మికుల హక్కుల కోసం నాయకులు నిబద్ధత, అంకితభావంతో పోరాడుతున్నారని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రంలో గీత వృత్తి నిరాధరణకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధునీకరించకపోవడం వల్ల ఆ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితులు వచ్చాయన్నారు. తాటిలో నూతన వంగడాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఆధునిక పనిముట్లు లేకపోవడంతో ప్రతి ఏటా ఆరేడు వందల మంది గీత కార్మికులు చనిపోతున్నారని చెప్పారు. ఇది మానవ హక్కుల ఉల్లంఘన అని ఆవేదన వ్యక్తం చేశారు. రక్షణ కవచంపై తాను చైర్మెన్‌గా ఉండగానే ప్రయత్నాలు మొదలు పెట్టానని గుర్తు చేశారు. బీసీ కమిషన్ సభ్యులు రంగు బాల లక్ష్మి మాట్లాడుతూ వృత్తిపై ఆధారపడుతున్న కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వృత్తిదారులు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాల్లో రాణించాలని సూచించారు. ప్రతి ఇంట్లో కల్లు విలువను తెలియ జేయాలన్నారు.

రాష్ట్ర అధ్యక్షులు యం.వి. రమణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. వారి జీవనోపాధిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని కోరారు. తాటి, ఈత చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్ సౌకర్యం, నీరా తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ వృత్తి చేసే వారందరికీ సేఫ్టీ కిట్టులు, ద్విచక్ర వాహనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రజక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మెన్ బాలగోని బాలరాజ్ గౌడ్, సుప్రజ ఆస్పత్రి ఎమ్‌డీ శిగ విజరు కుమార్‌గౌడ్, గౌడ సంఘం సీనియర్ నాయకులు చింతల మల్లేశం గౌడ్, సమన్వయ కమిటీ కన్వీనర్ ఆయిలి వెంకన్న గౌడ్, ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వంగ సదానందం గౌడ్, సర్వాయి పాపన్న మోకు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు జిక్కి వీరస్వామి గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేములయ్యగౌడ్, ఆంజనేయులు గౌడ్ తదితరులు మాట్లాడారు. అంతకు ముందు ఆ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాటూరి బాల్‌రాజ్‌గౌడ్ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర నలుమూలల నుంచి హాజరైన నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి ఉత్సవాలను ప్రారంభించారు. కల్లుగీత కార్మిక ఉద్యమ అమరవీరులను స్మరించుకున్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత సంఘం నిర్వహించిన ఉద్యమాల ఆల్బమ్‌ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. సంఘం ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు సెమినార్‌లో ప్రవేశ పెట్టిన 22 డిమాండ్ల పత్రాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. సాంస్కృతిక కార్యక్రమాలు సబికులను ఆకట్టుకున్నాయి.105 మంది సేఫ్టీ కిట్ ట్రైనర్స్‌ను ఈ సందర్భంగా సన్మానించారు.

# క్లాస్ మెట్ వేధింపులతో మైనర్ బాలిక సూసైడ్...

జగిత్యాల: జగిత్యాల పట్టణంలోని ఓ ప్రభుత్వ పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న మైనర్ బాలిక (14) గురువారం రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని సూసైడ్ చేసుకుంది. గత కొంత కాలంగా తన క్లాస్ మెంట్ వేధింపుల కారణంగా సూసైడ్ చేసుకుందని కుటుంబసభ్యులు ఆరోపించారు.కూతురి మరణంతో ఏడుస్తూ స్పృహకోల్పోయిన తల్లిని ఆస్పత్రికి తరలించిన కుటుంబ సభ్యులు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**